అత్యుత్తమము
ఎ. ఇ. సి. బ్లాడ్‌సెంట్రో బ్యాటరీలు
రేడియో, పాకెట్స్ టార్చులు, కండెన్సెర్లు, సాకెట్లు, ట్రిప్లర్ పైలు కెపాసిటర్లు కోసం కొట్టు 1 కి రు 160/- లు.
వివరములకు :
ప్రతిభ జనరల్ ట్రేడింగు కం., ఏలూరు.

ఆంధ్రపత్రిక

Red Lion Oil Expeller
VOLKART
బొ. నం. 45. మద్రాసు.

The Andhra Patrika, Madras. } Regd No. M. 1118. Vol. 34 No. 257 WEDNESDAY 7th JANUARY 1948 వెల ఒక అణా { Founder: K. Nageswara Rao

'నిజాం సంస్థానం భారతదేశంలో అంతర్భాగం కావాలన్నదే నాఆశయం'

కాశ్మీర్ చర్చను వాయిదావేయ వలసిందిగా పాకిస్తాన్ విజ్ఞప్తి

భద్రతామండలే నిర్ణయించాలని ఐక్యరాజ్యసమితి కార్యదర్శి జవాబు

ఐక్యరాజ్యసమితిలో భారతప్రతినిధి డాక్టర్ పిళ్లై

ఐక్యరాజ్యసమితి కార్యదర్శి త్రిగ్వేలీ

లేక్‌సక్సెస్, జనవరి 6 : కాశ్మీర్‌స్థితిపై చర్చకు వ్యవధి కావాలని పాకిస్తాన్ ప్రభుత్వం కోరినందువల్ల భద్రతామండలి నేడు లాంఛనప్రాయంగా సమావేశం జరిపి వారాంతానికి వాయిదా వెయ్యవచ్చును. సమితిసభ్యులెవరైనా వ్యవధి కోరినప్పుడు అనుమతించుట భద్రతామండలి అలవాటు.

వ్యవధికోరుతూ పాకిస్తాన్ ప్రధాని లియాఖత్ అలీఖాన్ ఐక్యరాజ్య సమితి కార్యాలయానికి క్రిందిలేఖ పంపాడు:

"కాశ్మీర్ గురించి పాకిస్తాన్‌పై భారతప్రభుత్వం చేసిన ఫిర్యాదు విచారణకు జనవరి 6 తేదీని నిర్ణయించినట్లు, పాకిస్తాన్ తరఫున వాదించడానికి తగు అధికారులను మా ప్రతినిధులు వెంటనే తీసుకోవాలని మీకార్యాలయం కోరినట్లు అమెరికాలోని మీరాయబారి మాకు తెలిపినాడు.

"భద్రతామండలికి భారతప్రభుత్వం చేసిన ఫిర్యాదును మేమింకా చూడలేదు. అది జనవరి 1 తేదీని సంకేతభాషలో తంతి ద్వారా మాకు చేరింది. సంకేతభాష మాకు తెలియనందున తిరిగి రెండు పర్యాయములు చెప్పవలెనని కోరవలసివచ్చింది. ఇంతవరకూ మాకుఅది అర్థంకాలేదు. దాని నకలును విమానంలో తెప్పుమధ్యాహ్నం మాకు పంపగలరని భారతప్రభుత్వం వాగ్దానమిచ్చింది.

"ఈ పరిస్థితుల్లో మావాదాన్ని సిద్ధపరుచుకొని భద్రతామండలికి సమర్పించుట ఇప్పుడు అసంభవం."

"ఇదిగాక భద్రతామండలిలో మా తరఫున వాదించుటకు మా విదేశాంగ మంత్రిని పంప దలచుకున్నాము. అతడు బర్మా స్వాతంత్ర్యోత్సవాలలో పాల్గొనుటకు రంగూన్ వెళ్లినాడు. కరాచీకి తిరిగి జనవరి 7వ తేదీని రాగలడు.

"మా వాదాన్ని సిద్ధపరుచుకొనుటకు, మా ప్రతినిధులను పంపుటకు తగు వ్యవధి నివ్వవలసిందనీ, అంతవరకూ భద్రతా మండలిచర్చను ఆపవలసిందనీ కోరుచున్నాము.

"ఈలోగా మా రాయబారి ఇస్పహానీని న్యూయార్కువెళ్లి మీ సన్నిధిలో ఉండవలసిందని ఈ తంతు లిచ్చినాము."

సమితి ప్రధాన కార్యదర్శి సమాధానం

సమితి ప్రధానకార్యదర్శి యం. త్రిగ్వేలై పాకిస్తాన్ ప్రభుత్వానికి ఈ క్రింది సమాధానం పంపాడు.

(2 వ పేజీ చూడుడు)

ప్రెస్సులో ద్రవ్యోల్బణ నివారణ

పారిసు, జనవరి 6 : ఇన్ ప్లేషన్ ప్రమాదాన్ని అరికట్టడానికి ఫ్రెంచి ప్రధాని రాబర్ట్ షూమన్ ప్రతిపాదించిన బిల్లును జాతీయసభ నేడు ఆమోదించింది.

ఈ ఆశయసిద్ధికే కృషి చేస్తానని ఏజెంట్ జనరల్ మున్షీ ప్రకటన

"యథాతథపు ఒడంబడిక సవ్యంగా అమలు జరిగేటట్లు చూస్తాను"

హైదరాబాద్, జనవరి 5 : "భారత సమాఖ్య హైదరాబాద్ సంస్థాన సంబంధాలను గాఢతరం చేయుటకూ ఉభయుల మధ్య మైత్రీభావం పెంపొందింపచేయుటకు నేనిక్కడికి వచ్చితిని. మహామనతవహించిన నిజాంగారు సాధ్యపడనిస్తే వారి హృదయమును ఆకర్షించుటకై నేను కృషిచేయుదును. వారిని మనస్ఫూర్తిగా ప్రేమించుటకు నేను సంసిద్ధుడనై ఉన్నాను." అని సంస్థానంలో భారత సమాఖ్య ఏజెంట్ జనరల్‌గ నియామకమై నేడిచటికి వచ్చిన కె. ఎం. మున్షీగారు పత్రికా విలేఖరులతో ముచ్చటించుచు వెల్లడించిరి.

బొంబాయినుండి సతీసమేతుడై ప్రత్యేక విమానములో బయలుదేరి శ్రీ మున్షీగారు ఈ అపరాహ్ణం వచ్చిరి. విమానాశ్రయంవద్ద వారికి సంస్థానం ప్రభుత్వం తరఫున ప్రధాన కార్యదర్శి, ప్రధానమంత్రి తరఫున ఆయన కార్యదర్శి వీరికి స్వాగతం చెప్పిరి. సంస్థానములోనున్న భారత పటాలముల సేనాని మేజర్ జనరల్ సి. యి పెర్టు, ఏజెంట్ జనరల్ కార్యదర్శి సుధీర్‌ఘోష్, సంస్థాన కాంగ్రెస్ నాయకులు పలువురు కూడా మున్షీగారికి స్వాగతం చెప్పిరి సంస్థాన ప్రజలు అసంఖ్యాకంగా విమానాశ్రయంవద్ద కూడిరి.

విమానాశ్రయం వద్దనే భారత పటాలములు మున్షీగారి గౌరవార్థం సైనిక విన్యాసములు చేసిరి. సైనికుల నుద్దేశించి శ్రీ కె. యం. మున్షీగారిట్లు పన్యసించిరి.

"నేనిచటికి సామ్రాజ్యవాద ప్రతినిధిగ వచ్చియుండలేదు. గత ఆగస్టు మాసములో

(2-వ పేజీ చూడుడు)

"మాపై దురాక్రమణ జరగనివ్వం, ఇతరులపై మేము దురాక్రమణ జరపం"

తమ ప్రజలకు సైనికశిక్షణ ఇస్తామని స్వతంత్రబర్మా రిపబ్లిక్ అధ్యక్షుని ప్రకటన

రంగూన్, జనవరి 5: "వైదేశిక దురాక్రమణలకు బలిగాకుండా తన్నుతాను రక్షించుకోవడానికి బర్మా తన సాయుధ సైనికబలాన్ని యితోధికంగా అభివృద్ధి పరచుకొంటుంది." అని స్వతంత్ర బర్మా రిపబ్లిక్ అధ్యక్షుడు సాల్వేషిథాయార్ రిపబ్లిక్ విధానాన్ని ప్రథమ పర్యాయంగా నిర్దేశిస్తూ వెల్లడించిన ప్రకటనలో తెలియజేశాడు.

"విదేశ శత్రుబారి పడకుండా ప్రజలు తమ్ము తాము రక్షించుకొనేటట్లు చేయడమే నాప్రభుత్వోద్దేశ్యం. ఇందుకుగాను బర్మాజాతికి చెందిన వారితో, సైనిక, నౌకా, వైమానిక దళాలను త్వరలో యేర్పాటుచేయడమౌతుంది. ఈ సైనిక శాఖలలోని వారందరికీ, అత్యుత్తమమైన, సమర్థనీయమైన సైనికశిక్షణ యివ్వబడుతుంది. ఈరక్షణ దళాలను ప్రజారక్షణ దళాలుగా నిర్మించడమేనా ప్రభుత్వాశయం. ఈ శాశ్వత సైన్యాలకు తోడ్పడేవిధంగా సహాయ సైనికదళాలు నిర్మింపబడతాయి. ఇతర వృత్తులు చేసుకొంటూ శరీరదార్ఢ్యంగల వారందరికీ, యీ కళాశాలలో పనిచేయగల అవకాశం ఉంటుంది

అన్ని దేశాలతో స్నేహపూర్వకంగా మెలగడమే బర్మా విదేశాంగ విధానమని ఉద్ఘాటిస్తూ అధ్యక్షుడిలా అన్నాడు. "అన్ని దేశాలతోటి స్నేహ సంబంధాలనే మేము వాంఛిస్తున్నప్పటికి, ఏదేశమైనా బర్మా ప్రాదేశిక సుస్థిరతను అతిక్రమించే యెడల నా ప్రభుత్వం సహించదు.

అంతరంగికంగా, ధనికవాదానికి స్వస్తి చెప్పి సామ్యవాద ప్రభుత్వాన్ని నెలకొల్పడమే తమవిధానమని అధ్యక్షుడు తెలియజేశాడు.

రాజెన్‌బాబుకు సన్మానం

రంగూన్, జనవరి 5 : ఈరోజిక్కడ చేయబడిన పౌర సన్మానంలో దాదాపు 10 వేలమంది రంగూన్‌పౌరులు భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడైన డా॥ రాజెన్‌బాబుకు గౌరవ పురస్కారంగా జోహార్లర్పించారు. ప్రముఖ విద్యావేత్త, సన్మాన సంఘాధ్యక్షుడు అయిన యుబాలీవిన్ ప్రసాన్‌కు సన్మానపత్రం సమర్పించాడు. భారత దేశంతోటి, భారత ప్రజలతోటి సన్నిహిత మైత్రీ సంబంధాలతో మెలగాలనే బర్మాప్రజల ఆకాంక్ష. ఈ రెండు సంవత్సరాలు అశేషంగా బియ్యాన్ని దిగుమతిచేస్తూ లోప్పడుతున్నట్లే సర్వదా భారతదేశానికి బర్మా సహాయపడుతుంది. తమ అవసరా లెంతైనా సరే, ఈ సహాయాన్ని బర్మాప్రజలు భారతప్రజలకు చేస్తూనే ఉంటారు." అని యుబాలీవిన్ అన్నాడు.

కలకత్తాలో లక్షకార్మికుల సమ్మె

21 మంది అరెస్టులు

కలకత్తా, జనవరి 5 : బెంగాలు ప్రభుత్వము ప్రజారక్షణ చట్టము నొకదానిని శాసించుటకై ఆమోదించినందువల్ల ఆ చట్టమును గూర్చి నేడు అర్ధరాత్రి ప్రకటించుటకై బెంగాలుఅసెంబ్లీ రెండు దినాలు యమ కాంగ్రెసువారి విజ్ఞప్తానుసారముగా రమారమి లక్షమంది కార్మికులు నేడు కలకత్తాలోని పరిశ్రమలలో సమ్మెచేసిరి.

పశ్చిమ బెంగాలుప్రభుత్వ మిట్లు ప్రకటించెను : కార్మికులువాలామంది సమ్మెచేసి నప్పటికి, నగరములో రమారమి సగముమంది గానే పనిచేస్తున్నారు. గవర్నమెంటు ఆఫీసులకు, వ్యాపారసంస్థలకు హాజరుకావలసిన ఉద్యోగులందరు హాజరైనారు. 9 పోలీసు స్టేషను ప్రాంతాలలోమాత్రము కొన్ని దౌర్జన్యములు జరిగెను. 21 మంది అరెస్టు చేయబడిరి.

హౌరా డివిజనులో కొందరు రైళ్లు నడవకుండా దౌర్జన్యములు చేసిరి. కాని పోలీసులు, రైల్వేఅధికారులువచ్చి దుండగీండ్లను తరిమివేసి రైళ్లు నిరాటంకముగా నడచునట్లు చేసిరి.

ట్రాములు, బస్సులుకూడా నడవకుండా కొన్ని దౌర్జన్యములు జరిగెను ఉదయము 11 గంటలవరకి 13 చోట్ల దౌర్జన్యములు జరిగెను. రస్సారోడ్డుమీద ట్రాముబండిని తగులబెట్టుటకు ప్రయత్నించిరి. మరొకచోట ట్రాము బండిమీద దాడి చేయబోయిరి. ఒకచోట ట్రాముబండికైన ఉండే తీగలను ఛేదించిరి. ఒక బస్సుమీద నిండు సోడాబుడ్లను విసరికొట్టిరి. కమ్యూనిస్టుల కార్యాలయ మనబడు ఒక గుడిసెను తగులబెట్టిరి. మరికొన్నిచోట్ల నేల టపాకాయలను విసరిరి. మోటారుకారులో పోవుచున్న ఒకనివద్దనుండిన గడియారమును, మనిపర్సును దొంగలించిరి. పనిలోకిపోవుచుండిన కొందరినిదుండగులుఆటంకపరచిరి.

ఇండోర్ సంస్థానంలో మంత్రివర్గ ప్రతిష్టంభన

బొంబాయి, జనవరి 6 : ఇండోర్ సంస్థాన ప్రభుత్వంలో ప్రజామండలి తరఫున మంత్రులుగా ఉన్న నల్గురు, నిన్న మహారాజా వద్దకు రాయబారం వెళ్లి, మంత్రివర్గ ప్రతిష్టంభన విషయమై ప్రజామండలి అభిప్రాయాన్ని మహారాజాకు నివేదించినట్లు వార్తమానం వచ్చింది. మహారాజా, యస్. సి. మెహతాను ప్రధానిపదవినుంచి భర్తరఫ్‌చేసి, ఆయనస్థానే ప్రధానిగా యం. వి. ఖైడ్‌ను నియమించాడని కాని మెహతా పదవినుంచి విరమించాడానికి నిరాకరించాడని కడచినవారమే ఒక సమాచారం వచ్చింది: ప్రజామండలి మంత్రులు, మిశ్రీలాల్ గంగావాల్, విజయనాథ్ మహోదయ, వి. యస్. నార్వాటి, వి. వి. ద్రావిడ్ నల్గురు, ఖైడ్‌ను ప్రధానిగా నియమించడంపట్ల మహారాజాకు నిన్న తమ అక్షేపణ తెలియచేశారనిభావిస్తున్నది కాలగతి ననుసరించి నడువవలసిందని, మైసూరు పద్ధతిపైన, 8 మంత్రులతో తాత్కాలిక ప్రభుత్వాన్ని యేర్పాటు చేయవలసింది. ఈ మంత్రులు నలుగురు మహారాజాను అడిగారని తెలుస్తున్నది.

జమ్మూ-పాకిస్తాన్ సరిహద్దున భారీ ఎత్తున దుండగుల సన్నాహాలు

జమ్మూ, జనవరి 5: కాశ్మీరు వ్యవహార సమస్యను గూర్చి సంయుక్తరాజ్య మహాసభకు ఇండియా గవర్నమెంటు శాఖలు చేసిన విజ్ఞప్తిని గూర్చి సంయుక్త రాజ్య మహాసభవారు విచారణ చేయబూనుకొనుచుండిన సమయములో పాకిస్తాను-జమ్మూ సరిహద్దులవద్ద అనేక ప్రాంతములలో దుండగీండ్లు అధిక సంఖ్యాకముగా చేరుచున్నవని వార్తలు వచ్చుచున్నవి. కామాన్ నాషేరా ప్రాంతంలోని గోఘాగలాదద్ద రెండుసార్లు భారతీయ సేనలు ఎదురుదాడులు జరిపి పఠానులుండగీండ్లను తరిమివేసి ఆప్రదేశమును పట్టుకొనెను. నాషేరాకు వైరృతిగా దుండగీండ్లపై ఫిరంగులు కాల్చబడెను. దేవ్‌బతాలా ప్రాంతములో 300 మంది దుండగీండ్లతో మనసేనలు పోరాడెను. ఈ పోరాటములో 40 మంది దుండగులు మరణించిరి. ఆప్రదేశానికి పడమరగా మరొక దుండగుల ముఠాతో పోరాటము జరిగెను.

పూంచిప్రాంతములో నాలుగుదినముల కిందట జరిగిన పోరాటములో 500 మంది నష్టమయిరి. గాయపడిరి. ఇక్కడ ఇప్పుడు శాంతంగానే వుంది. ఇండియను విమానదళము చురుకుగానే పనిచేయుచున్నది.

జాంగరు నాషేరా ప్రాంతములో ఇటీవల జరిగిన పోరాటములో దుండగుల మూకలయందు పాకిస్తాను సైనికులు కొందరు చేరియున్నారు. వీరిని భారతీయ సైనికులు గుర్తుపట్టిరి. జోబిధజల జరుగక పూర్వము పాకిస్తానుసేన ప్రత్యేకంగా ఏర్పడక పూర్వము భారత సైన్యంలో వీరితో కలిసి పటాలములో పనిచేసినవారే కొందరు యిప్పుడు పాకిస్తాను సైనికులుగానున్నారు. అట్టివారే కొందరు దుండగుల మూకలలో కన్పించగా భారతీయ సైనికులు గుర్తుపట్టిరి. సరిహద్దు రాష్ట్ర పటాలములలో ఇదివరకు పనిచేయుండిన ఇద్దరు సైనికులు దుండగుల మూకలలోచేరి జాంగరు ప్రాంతములో ఒకచోట నుండగా చూచితినని సిపాయి చుసీలాలు అను భారత సైనికుడు చెప్పెను. ఇతడిప్పుడు గాయపడి ఆస్పత్రిలో చికిత్సను పొందుచున్నాడు. ఆపాకిస్తాను సైనికుల ఇద్దరి పేర్లను (1) జమేదారు ముతాబరుఖాను అనిన్ని (2) హవల్దార్ ఖాను అనిన్ని చునిలాలుచెప్పెను. వారితో కలిసి తానిదివరకు దేశవిభజనకు పూర్వం ఒక్కటే పటాలములో పనిచేసితినని చెప్పెను. పైజెప్పిన ఇద్దరు, పాకిస్తాన్ సైనికులును, జాంగరు ప్రాంతములో దుండగులకు పటాలాధికారము వహించి దండయాత్రను నడిపించుచున్నారని చునిలాలు చెప్పెను.

"ఇండోనీసియా రిపబ్లికన్ ప్రభుత్వాన్ని అణచివేయడానికి డచ్చి కుతంత్రం"

ఒకవైపుయుద్ధం, మరొకవైపు శుష్క ఫెడరల్ ప్రభుత్వ స్థాపనయత్నమూ నని టాస్ఏజెన్సీ ఆరోపణ

బటేవియా, జనవరి 5 : ఇండోనీసియన్ ప్రజాస్వామ్యవాదవర్గాలను నిర్దాక్షిణ్యంగా అణగద్రొక్కడానికి ఒకవంక దారుణ హింసా ప్రయోగితయుద్ధాన్ని సాగిస్తూ, మరొకవంక, తమ ఆదుపు ఆజ్ఞలలో వర్తించే "ఇండోనీసియా సంయుక్త రాష్ట్రాల"వ్యవస్థను స్థాపించగలమని డచ్చి ప్రధాని డాక్టరు లూయీ బీల్ ఆశపడుతున్నాడు. ఇండోనీసియాలో స్వాతంత్ర్యవిరుద్ధ వ్యక్తికోడ్యమాన్ని సృష్టించడానికి డచ్చి సామ్రాజ్యవాదులు పన్నాగం పన్నుతున్నారని, యీ పన్నాగంలో అమెరికన్ వర్గాల సంపూర్ణ సహకారం ఉన్నదని, సమాచారం బయటపడింది. అని సోవియటు వార్తాసంస్థ టాసు ఇండోనీసియా విలేఖరి వ్రాస్తున్నాడు.

ఫెడరల్ ప్రభుత్వ స్వరూపం

ఇండోనీసియాలో తాత్కాలిక ఫెడరల్ ప్రభుత్వాన్ని స్థాపించడానికి తొలియత్నంగా, డచ్చి తూర్పు ఇండియా దీవుల గవర్నర్ జనరల్ డా॥ హెర్బర్ట్ వాన్‌మూక్ ఆగ్గురు సభ్యులతో ఒక సలహా సంఘాన్ని యేర్పాటు చేసాడని, యీ సలహాసంఘం తోడ్పాటుతో ఫెడరల్ ప్రభుత్వాధిపతిగా తానే వ్యవహరిస్తానని, నమ్మకమైన వర్గాలద్వారా తెలుస్తున్నది. అటు తరువాత, అమెరికన్ పద్ధతిపై 9

(2-వ పేజీ చూడుడు)

భద్రతామండలికి షేక్ అబ్దుల్లా వెళ్లవచ్చు

జమ్మూ, జనవరి 5 : కాశ్మీర్, జమ్ము పరిపాలకప్రధానాధిపతి షేక్ అబ్దుల్లా రెండు రోజుల్లో ఢిల్లీవెళ్లి భారతప్రధాని పండిట్ నెహ్రూతో సంప్రదించ నున్నారని ఇక్కడ తెలుస్తున్నది.

భద్రతామండలిలో కాశ్మీర్ స్థితిని గురించి స్వయంగా షేక్ అబ్దుల్లావాదించుటకుగాను అమెరికా జెట్టుల అసంభవం కాదనికూడా తెలుస్తున్నది.

భారత ప్రభుత్వం తరఫున గోపాలస్వామి అయ్యంగార్

న్యూఢిల్లీ, జనవరి 5: భద్రతామండలిలో కాశ్మీర్ గురించి భారత ప్రభుత్వం తరఫున వాదించుటకు భారతమంత్రి శ్రీ యస్. గోపాలస్వామి అయ్యంగార్, శ్రీ యం యస్. సేతల్వాడ్ గార్లు నియమింపబడినట్లు నేడు అధికార ప్రకటన వెలువడింది.

వాషింగటనులో భారత రాయబార వర్గపు మిలిటరీ వ్యవహార్త కర్నల్ బి. కె. కౌల్, భారత విదేశాంగ శాఖకు చెందిన పి. యస్. సూక్సల్ గారు సలహాదార్లుగా ఉంటారు. ఈ ప్రతినిధులందరూ జనవరి 8 వ తేదీని బొంబాయిలో బయలుదేరి వెళ్లగలరు. అంతవరకూ ఐక్యరాజ్యసమితిలో శాశ్వత భారత ప్రతినిధి పి. పి. పిళ్లేగారు వ్యవహారాలు నడుపుతారు.

గుడ్డ, కాగితంపై త్వరలో కంట్రోల్ రద్దు?

న్యూఢిల్లీ, జనవరి 5: ఆహారధాన్యాలు గాక మిగతా వస్తువులలో కొన్నిటిమీద కంట్రోల్‌ను తొలగించడానికి ఇండియా ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తున్నది. కాగితం, గుడ్డ వీటిమీద కంట్రోల్ నుత్తరువు చేస్తూ త్వరలో ప్రభుత్వ ప్రకటన వలువడుతుంది.

"రాం సుందర్" రెడీ మేడ్ డ్రెస్సులు
MADURA
RAMSUNDAR
READYMADE GARMENTS
తయారుచేసినది —
"రాం సుందర్" డ్రెస్ మాన్యుఫాక్చరింగ్ కంపెని, మధురా.
వ్యాపార సౌకర్యానికు —
"రాం సుందర్" రెడీ మేడ్ సేల్సు డిపో,
116, నైనియప్ప నాయక్ వీధి, మదరాసు 3.

గంటల పంచాంగం

నర్వజిత్ సం॥ మార్గశిర బ॥ ద్వాదశి
1948 సం॥ జనవరి 7 బుధవారం

బు॥ ద్వాదశి 24-0 అమా తె 5-17 వర్జ్యం ఉ 7-41 ల 9-25 మ.

బ॥ ద్వాదశి జనవరి 8 గురువారం

సు॥ ద్వాదశి ఉ 7.4 క్రే 24.0 వర్జ్యం ప 11.24 ల 1-9 కు.

ఆంధ్రపత్రిక
నర్వజిత్ సం॥ మార్గశిర బ॥ ద్వాదశి
బుధవారము

శుభసూచన కాదు

మూడు మాసముల కాలము రాయబారములు జరిగి, ఏ కొనకు చేరక, చివరకు (గత) నవంబరు 25 వ తేదీకి అటో ఇటో తేల వలెనని, లేనియెడల సంప్రతింపులకు రానవసరములేదని భారత ప్రభుత్వము నిష్కర్షగా హెచ్చరించిన మీదట గాని హైదరాబాదు సంస్థానముతో, ఏడాది పరిమితికలిగిన యథాతథపుటొడంబడిక కుదురలేదు. రాయబార కాలమున సంస్థానమునందు జరిగిన సంఘటనలు ముఖ్యముగా, ఛత్తారీ నవాబుకు, ఆయన సహచరవర్గమునకు పట్టిన దుర్గతి ఒడంబడికకు ఏమాత్రము శుభసూచకములుగ కనుపడలేదు. ఏ ఒడంబడిక లేని కారణమున ఏర్పడిన అసందిగ్ధస్థితిని తొలగించి, ఏడాది అనంతరము శాశ్వతమైన ఏర్పాటును సాధించుటకు ఈ తాత్కాలిక ఒడంబడిక అంగీకరింపబడినది "ఈ ఒడంబడికద్వారా ఏర్పడిన మన సంబంధములను ఈ సంవత్సరకాలము మన ముభయులము సామరస్యముతో సాగించిన, సంవత్సరము పూర్తి అయ్యేసరికి, దీర్ఘకాలసంబంధ స్వభావమును గురించి, తృప్తికరమైన ఒప్పందమునకు రాగలమని నా విశ్వాసము." అని నైజాము, ఇప్పటి యథాతథపుటొడంబడిక ముసాయిదాను భారతప్రభుత్వ అంగీకారమునకు పంపుతూ గవర్నరుజనరలు మౌంటుబాటను ప్రభువుకు నవంబరు 29 వ తేదీవ్రాసిన ఉత్తరమునందు తెలిపెను. "ఉభయులు సామరస్య భావముతో వ్యవహరించిన, యథాతథపు టొడంబడిక నిర్వహణ తృప్తికరమైన, దీర్ఘకాల పరిష్కారమునకు ఆధారము కలిగించునని మీ రాశించిన ట్లే మా ప్రభుత్వముకూడ ఆశించుచున్నది." అని అదేరోజున మౌంటుబాటన్ ప్రభువు నైజామున కిచ్చిన సమాధాన ఉత్తరములో తెలియజేసెను.

కాని నైజాము సామరస్యమునుగురించి వెల్లడించిన ఆశ కేవలము లాంఛనాయతమైనదే గాని, అంతర్యము మాత్రము అన్యవిధముగా నున్నదని వారి చర్యలువ్యక్తపరచుచున్నవి. నడుంబడిక అయిన కొట్టిరోజులకు తమ సంస్థానములో భారతదేశ నాణెముల చలామణిని నిషేధించుచూ గత మాసములో జారీచేసిన ఆర్డినెన్సు అందుకు తార్కాణము హైదరాబాదుకు వేరునాణెము లున్నమాట నిజము. కాని భారత నాణెములుకూడ ఎట్టి ఆభ్యంతరము లేక అనాదినుండి చలామణి అవుతూ వచ్చినవి. ఇపుడు అవి పరాయిదేశ నాణెములందు చేర్చబడినవి. ఈ చర్యను చూచిన యథాతథపు టొడంబడికకు ద్వారా నైజాము సాధింపదలచిన తీర్పుకాల పరిష్కారము, సంబంధములు, భారతప్రభుత్వము ఆశించినదికాదని శంకింపవలసి వచ్చుచున్నది. మౌంటుబాటన్ ప్రభువు చెప్పినట్లు, హైదరాబాద్ నైసర్గిక పరిస్థితి ననుసరించి దాని సమస్యలు, భారతదేశ సమస్యతో పరస్పరము పెనవేసికొనియున్నవి. ప్రస్తుతఒడంబడిక అంతమయ్యేలోపున భారత అధినివేశములో చేరుటకు హైదరాబాదుకు సాధ్యమగునని" భారత ప్రభుత్వము ఆశించుచున్నది. నైజాము ఉద్దేశము దీనికి విరుద్ధముగనున్నట్లును, తమ స్వతంత్రతాప్రతిపత్తిని నిరూపించవలచినట్లును వ్యక్తమగుచున్నది. "స్వతంత్ర రాజ్యాధినేతగా నాకున్నహక్కులను వదలుకొనుట లేదు. కాని ఈ ఒడంబడిక అమలు నందున్న సంవత్సర కాలమునందు, కొన్ని ముఖ్య విషయములందు ఆ హక్కులను చలాయింపక నిలుపుదల చేయుచున్నానని నాకు తెలియును." అని నైజాము తన లేఖలో తెలిపెనుగాని ఆచరణలో వైఖరి భిన్నముగ నున్నది. "పరస్పర ప్రయోజన నిమిత్తము, మైత్రీభావముతో వ్యవహరించుట ఉభయప్రభుత్వముల ఉద్దేశము" అనునది ఈఒడంబడికకు ఆధారము. భారతప్రభుత్వ ఏజెంటు జనరలు రెసిడెన్సీ భవనములం దుండుటకు అభ్యంతరము తెలుపుట ఒడంబడిక భావమునకు ఎంత విరుద్ధముగనున్నదో వేరుగ చెప్పనవసరములేదు. ఒడంబడికలో లేకపోయినప్పటికీ, భారతప్రభుత్వ ప్రతినిధులకు వేరే వసతి కుదిర్చిన తదనంతరము రెసిడెన్సీభవనములను నైజాము కిచ్చివేయబడునని మౌంటుబాటన్ ప్రభువు చెప్పియుండెను. అంతమాత్రము చేత భారత ఏజెంటు జనరల్ ఆ భవనములందుండిన ఒడంబడికకు విరుద్ధమని, దానిని ఒక రాజ్యాంగసమస్యగా చేయ ప్రయత్నించి భారత గవర్నరు జనరలుకు నిరసనము తెలియజేయుట, రాజకీయ బిరుదు తనము లేక కుర్రతనము అనపడినియున్నది. ఈ రెండు కాకపోయిన సంస్కారలోపమరవలెను. ఆనలు ఆ భవనములను అప్పచెప్పిన పిదప, అభ్యంతర పెట్టుటలో అర్థమున్నది గాని, అది జరగనపుడు అభ్యంతరపెట్టుట అర్థరహితము. అయినా గవర్నర్ జనరల్ ఆడిగినది 15 రోజుల వ్యవధి మాత్రమే. సాధ్యమైనంతత్వరలో అప్పచెప్పుట తమ ఉద్దేశమనికూడ తెలిపెను. అయినప్పటికి, నైజాము కాదనెను. సార్వభౌమత్వమునదిలేనప్పటికీ, ఆ భవనములో ఉండి సంతమాత్రమున, పూర్వము బ్రిటిష్ రెసిడెంటుఅధికారములను చలాయించ బోతున్నాడను దురభిప్రాయ మేర్పడుననుట హాస్యాస్పదము. బ్రిటిషు రెసిడెంటు పోయినప్పటికీ, అయన అధికారములు అక్కడ నిలిచియున్నవనీ, ఎవరు ఆ భవనములందు ప్రవేశించిన వారికి సంక్రమించునని కాబోలు. ఇది పూర్వానుభవమునుబట్టి కలిగిన భ్రమ! ప్రజ అప్పుడే ఆందోళన చెందుతున్నదనీ, రాజకీయస్థితి తీవ్రపడవచ్చుననీ నైజాము తెలిపెను. ఈ ప్రజ, ఈ ఆందోళన, ఈ రాజకీయస్థితి తీవ్రమగుట అసలుగా ఏమిటో విప్పి చెప్పిన బాగుండెడిది. బహుశః ఇత్తేహాదుల్ ముస్లిమీన్ సంస్థ ప్రసిద్ధ అధ్యక్షుడని ప్రలాపము లేమో? పాకిస్థాన్ గవర్నర్ జనరల్ శ్రీ జిన్నాగారి జన్మదినోత్సవ సందర్భమున, భారత ప్రభుత్వ ఏజెంటు జనరల్ రెసిడెన్సీ భవనములోనుండదలచిన అది నిరోధించబడుననుటే గాక, ఆ భవనముల ముక్కలు మూసీ నదిలో పారవేయబడునని, కాశీం రజ్వీ బహిరంగసభలో ప్రలాపించెను. భారత ప్రభుత్వము ఖాళీచేసిన పిమ్మట ఆ ఘనకార్యము చేయవచ్చును. అవిభక్తముగా పూర్వబ్రిటిష్ ప్రభుత్వ రెసిడెంటుకు దనున్న కోపమును తీర్చుకొనవచ్చును. కాని, నైజాముకు మౌంటుబాటన్ ప్రభువుకు జరిగిన ఉత్తరప్రత్యుత్తరములు వెల్లడి కాకమునుపే శ్రీ రజ్వీ ప్రలాపన జరుగుట గమనింపవలసిన విషయము. 11 రోజులలో ఖాళీచేయబడునను మాట ఆయనను సంతృప్తిపరచినదేమో? అందువల్లనే నైజాముకూడ అందుకు అంగీకారము తెలిపియుండవచ్చును. కాని దీనివల్ల నైజాము ప్రతిష్ఠ ఏ మాత్రము ఇనుమడింపజాలదు. శ్రీ మున్షీగారు చెప్పినట్లు ఒక చిన్నవిషయమును పురస్కరించుకొని అనవసరముగ తుపాను లేవదీయబడినది. అదిలోనే ఇంత అప్రధానాంశమును గురించి తగాయిదా పెట్టుకొనిన ఉభయప్రభుత్వ సంబంధములు సామరస్యముగ నడచుటకు శుభసూచకము కాదు. ఈ సత్యమును తెలియజెప్పుచు మౌంటుబాటన్ ప్రభువు నరళభాషలో చేసిన హెచ్చరిక అర్థమైనట్లున్నది. రెసిడెన్సీ భవనములు తమకు పదిరోజులలో వశమగునట్లు సాధించితిమని మురియవచ్చును. కాని, ఈవైఖరి అన్నిసందర్భములందు ప్రయోజనకారి కాజాలదని గ్రహించుట ఉత్తమము. కాశీం రజ్వీబోటి నాయకులు ఎప్పుడూ కూడ ఈ ఉభయ ప్రభుత్వములకు సామరస్యమును ఏర్పరుపజాలరని కూడ ఎరుగుట మంచిది.

టాస్ ఏజన్సీ ఆరోపణ

(1 వ పేజీ తరువాయి)

మంది మంత్రులు గల ఒక మంత్రివర్గాన్ని యేర్పాటు చేసి యీ మంత్రివర్గ అధిపతిగా 1949 వరకూ హెచ్.బి.టి. వాన్‌మూర్ వ్యవహరిస్తాడని విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తున్నది: రిపబ్లిక్ ప్రభుత్వాధిపత్యం క్రింద లేని 10 భూభాగాలకు చెందిన ప్రతినిధులనుండి సలహాసంఘానికి ఆర్గురు సభ్యులను యెంచుకోవడం జరుగుతుందని భావిస్తున్నారు. ఈ ఆర్గురు సభ్యులే అటుతరువాత ఫెడరల్ ప్రభుత్వ మంత్రులై, తొమ్మిది ప్రభుత్వశాఖలను నిర్వహిస్తారట. ఒక సెనెట్‌గూడా యేర్పాటు చేయబడుతుంది. తాత్కాలిక ఫెడరల్ ప్రభుత్వాధికారాలు, సెనెట్‌తో దాని సంబంధాలు తరువాత నిర్ణయింపబడాయి.

ఇండోనీషియాతో తాను సాగించిన సమాలోచనల సర్వసమానంగా నిగ్గుపెట్టిన ఫలితాలు చేకూరా యని డచ్చిప్రధాని డా॥ లూయీబీల్ అన్నాడు.

ఇండోనీషియా రిపబ్లిక్ భవిష్యత్తు, యావత్తు డచ్చి తూర్పుఇండియా దీవులకు భయంకరమైన కాగుమిషంలా ఆవరించి ఉన్నదని లూయీబీల్ అన్నాడు.

ఇండోనీషియాలో యుద్ధ విరమణను వ్యాప్తికంగా అమలుపర్చడం చపేతుకమైనదని రిపబ్లిక్ ప్రభుత్వం తెలుసుకొంటుందని తాను నమ్మిస్తున్నట్లు, యీవిషయం ఇండోనీషియాలో స్పష్టంగా తెలిపోగలదని, డా॥ లూయీబీల్ అన్నాడు. లూయీబీల్ ఇండోనీషియానుంచి రేపు స్వదేశానికి బయలుదేరుతున్నాడు.

ఇండోనీషియా తాత్కాలిక ఫెడరల్ ప్రభుత్వంలో పాల్గొనవలసిందిగా రిపబ్లిక్ నుద్దేశించి నిన్న చేసిన విజ్ఞప్తి, ఫలించినపక్షమున పరిష్కారానికి దోహద మివ్వగలదని ఆశిస్తున్నట్లు లూయీబీల్ వెల్లడించాడు.

ఇండోనీషియాలో కమ్యూనిస్టుప్రాబల్యము

లండన్, జనవరి 5: ఇండోనీషియా రిపబ్లిక్‌కు చెందిన రాజీయ, పౌరామిక సంస్థలలో కమ్యూనిస్టు పలుకుబడి హెచ్చుచున్నదని "డచ్చి కౌమన్వెల్త్ ఐకమత్య సాంఘిక జాతీయ సంఘం" ప్రచురించిన ఒక ప్రత్యేక నివేదికలో తెలియజేయుచున్నది. ఇది ఒక ప్రైవేటు సంస్థ. దీని అధ్యక్షుడు ప్రొఫెసర్ గెర్ బ్రాండీ అనే ఆయుధ యుద్ధ సమయమున లండనులో ఏర్పడిన ఉచ్చి ప్రవాస ప్రభుత్వమునకు ప్రధానిగా పనిచేసినవాడు. అధికార పత్రాలను, వ్యక్తిగతమైన నివేదికలను ఆధారముగ పెట్టుకొని ఈ ప్రత్యేక నివేదికను తయారుచేసిరి. ఇండోనీషియా కమ్యూనిస్టు పార్టీ (పి. కే. ఐ.) వారు పన్నిన కుతంత్ర ఫలితముగనే డా॥ సుతాన్ మరీర్ మంత్రివర్గము పతనమైనదనీ, మరీఫుద్దీన్ ప్రభుత్వము ఏర్పడినదని ఈ నివేదిక ఆరోపించుచున్నది. ఇండోనీషియాలోని కమ్యూనిస్టులు, సోషలిస్టులు, కార్మిక సంఘాలు కలసి "సజాప్‌కిరి" అనే ఒక సంయుక్త వామపక్ష సంస్థను స్థాపించినవనీ, గత సంవత్సరం జులై 4 న పి. కె. ఐ. ప్రచురించిన కరపత్రములో నూత్న ప్రభుత్వము తమ కుంపటలసిన స్థానమును సమర్థించుకొన్నదనీ కూడా ఈ నివేదిక తెలుపుచున్నది. గత జులైమాసమున ప్రజ్వరిల్లిన యుద్ధములో భూదగ్ధ విధానమును అనుసరించిన ముఖ్యులు కమ్యూనిస్టు పలుకుబడిగల కార్మికసంస్థల హస్తేనట. ప్రపంచయుద్ధమునకు పూర్వము నేటి ప్రధాని మరీఫుద్దీనుకు కమ్యూనిస్టులపై ఎక్కువ సాన్నిహిత్యము వుండెడిదని కూడా ఈ నివేదికలో పొందుపరిచిరి.

పాకిస్థాన్ విజ్ఞప్తి

(1-వ పేజీ తరువాయి)

"భద్రతామండలి కార్యక్రమ విధానాన్ననుసరించి, భారతప్రభుత్వ ప్రార్థన ననుసరించి భద్రతామండలి జనవరి 6 వ తేదీని సమావేశమగుచున్నది. మీలేఖ భద్రతామండలికి సమర్పించబడుతుంది. మీ ప్రతినిధి ఇప్పటికే వ్యవధిని కోరవచ్చును. భద్రతామండలి మాత్రమే అట్టి కోరికను మన్నించగలదు."

రష్యా, అమెరికాల వైఖరి

వాషింగ్‌టన్, జనవరి 5: పాకిస్థాన్‌పై భారతప్రభుత్వం ఫిర్యాదుగురించి భద్రతామండలిలో చర్చవైఖరి ఎట్లుండునో తెలుసుకొనుటకు వాషింగ్‌టన్‌లోనూ, లేక్ సక్సెస్‌లోనూపాలుపురు ఆతురతతో నిరీక్షిస్తున్నారని అమెరికన్ యునైటెడ్ ప్రెస్ విలేఖరి రేడియోద్వారా తెలియచేస్తున్నాడు. మంగళవారంనాడు మండలిసమావేశంలో రష్యా, అమెరికాల వైఖరి ఎట్లుండునో ముఖ్యంగా గమనిస్తున్నారు. ఇంతవరకూ ఉభయప్రభుత్వాలూ ఈ విషయంలో ఏవిధమైన సానుభూతి కలిగి ఉన్నదీ తెలియనీయకుండా జాగ్రత్త వహించాయి.

రష్యాకు దక్షిణసరిహద్దులో ఉన్న కాశ్మీర్ విషయమై తప్పకుండా సోవియట్ ప్రభుత్వం అధిక శ్రద్ధవహించవచ్చునని ఇక్కడ భావించబడుతున్నది. కొన్నిమాసాలుగా అట్లు రష్యా శ్రద్ధవహిస్తున్నట్లు ప్రవాదలున్నప్పటికీ ఇంతవరకూ ధృవపడలేదు. అయితే కాశ్మీర్‌పై దండెత్తిన సరిహద్దుజాతులవారికి సోవియట్ ప్రభుత్వానికి ఎట్టి సానుభూతి ఉన్నదో నని యునైటెడ్ నేషన్లలో అధికారులు మాత్రం శ్రద్ధగా పరిశీలిస్తున్నారు. భద్రతామండలిలో రష్యా ఎట్టివైఖరి అవలంబించనున్నదో చూసి ఇట్టి విషయాలు గ్రహింపవలెనని చూస్తున్నారు

ఐక్యరాజ్యసమితి ఆధ్వరంకింద భారత పాకిస్థాన్ ప్రభుత్వాలు తిరిగి ఒక సారి సమస్యాపరిష్కారానికి ఒక సమావేశం జరుపుట యుక్తమని యునైటెడ్ స్టేట్స్ ప్రభుత్వం భద్రతామండలికి సూచించవచ్చును. ఉభయ ప్రభుత్వాలు తామంతట తాము ఒక ఒడంబడిక చేసుకొనుట మేలని వీరి అభిప్రాయం.

భారతదేశంలోని యునైటెడ్ స్టేట్స్ రాయబారి హెన్రీ గ్రాడీ నేడు శాన్ ఫ్రాన్సిస్కోలో ఒక సభలో మాట్లాడుతూ కాశ్మీర్ పరిస్థితి ప్రమాద భరితంగా ఉన్నది. స్నేహభావంతో ఈసమస్యను పరిష్కరించినగా ఉభయ అధినాయకులూ చాలా ప్రమాదం సంభవించక తప్పదు" అన్నాడు. గ్రాడీ వాషింగ్‌టన్‌లో ప్రభుత్వాధికారులతో సమాలోచనలు జరిపి తిరిగి 13 తేదీకి ఢిల్లీకి వెళ్లగలడు.

పాకిస్థాన్ విదేశాంగ మంత్రి అభిప్రాయం

రంగూన్, జనవరి 5: కాశ్మీర్ సమస్యనే కాక సర్వసమస్యలను పరిష్కరించాలని భద్రతామండలిలో మంగళవారంనాడు పాకిస్థాన్ పట్టుబట్టగలదని పాకిస్థాన్ విదేశాంగమంత్రి సర్ మహమ్మద్ జఫ్రుల్లా ఖాన్ నేడిక్కడ ప్రకటించాడు. బర్మా స్వాతంత్ర్యోత్సవాలలోపాల్గొనుటకుఇక్కడికి వచ్చిన జఫ్రుల్లాఖాన్ ఈ వ్యవహారాలలో మన్యవర్తిత్వానికి మూడోపక్షం జోక్యం కోరింది. భారత ప్రభుత్వమే నని చెప్పాడు. జనాగఢ్ సమస్యను కూడా తాము ఈ విధంగా తేలనేవాళ్లకాని, ఉభయ పక్షాలూ రాయబారాలు జరిపి యుక్తసమాధానానికి రాకుండా చేసిన దుందుకు తామప్పుడుపాలయే వారనిజప్రసక్తి లేదు అన్నాడు.

ముస్లింల నాశనానికి కుట్ర జరిగిందని పాకిస్థాన్ మంత్రి ఆరోపణ

లాహోరు, జనవరి 5: కాశ్మీర్ సరిహద్దరాజ్యాలకు భారతప్రభుత్వం చేసిన ఫిర్యాదుకు తనసంతోషం తెలుపుతూ అక్కడ సంఘటనలకు పాకిస్థాన్ శరణార్థి శాఖామంత్రి ఘజ్నఫర్ ఆలీఖాన్ నేడొక విపరీతార్థ మిచ్చినాడు. నిష్పక్షపాతమైన స్వతంత్రమైన విచారణసంఘం ఏదైనా పరిశీలిస్తే ప్రపంచానికి సత్యమేదో బోధపడగలదన్నాడు.

కాశ్మీర్‌లో జరిగిన సంఘటనలకు ఒక పెద్దకుట్ర మూలమని చెప్పాడు.

భారత అధినివేశంలో చేరిన పంజాబు సంస్థానాలన్నిటిలోనూ ముస్లింల నందరినీ నాశంచేయాలని కుట్ర పన్నినారన్నాడు. ఆల్వార్, భరత్‌పూర్, పాటియాలా, ఫరీద్‌కోట, కపూర్తలలో ముస్లింలను వెళ్లగొట్టుట లేక నాశనం చేయుట ఆగస్టు 15 కు ముందే ఆరంభమైనదన్నాడు. ఈ సంఘటనలను గురించి ఎన్నిసార్లు నివేదించినా భారత ప్రభుత్వం విచారణ జరపలేదు. వానిఫలితమే కాశ్మీర్ సంఘర్షణ. రాజకీయస్వాతంత్ర్యంకోసమే కాక కాశ్మీర్, జమ్ములలో ముస్లిం సోదరులను కాపాడుకొనుటకు "స్వతంత్రకాశ్మీర్ ప్రభుత్వం" ఈ పోరాటం సాగించుచున్నదన్నాడు.

వందువల్లనే విమానాలు, టాంకులసహాయం లేకపోయినా భారత ప్రభుత్వ సైన్యాలనూ, కాశ్మీర్ ప్రభుత్వ సైన్యాలను ఎదిరించి నిలచినవి. కాశ్మీర్ ముస్లింలు, వారి సానుభూతిపరులు చూపుచున్న ధైర్యస్థయిర్యాలకు నెహ్రూ మొదలగు భారత నాయకులు నివ్వెరపడి వీరికి పాకిస్థాన్ సైన్యాల సహాయం చేస్తున్నదని ఆరోపించుచున్నారేకాని అది స్వరక్షణార్థం ముస్లింలు జరుపుచున్న పోరాటమని ఘజ్నఫరాలీ చెప్పాడు.

కాశ్మీర్ జమ్ములలో ముస్లింలను నాశనం చేయడానికి జరిగిన కుట్రఫలితమే ఈ దండయాత్ర అని చెప్పాడు.

ఈ కుట్రను దృష్టిలో పెట్టుకున్నప్పుడుకాని ఏ నిష్పాక్షిక విచారణ సంఘానికీ వాస్తవం బోధపడదన్నాడు.

మున్షీ ప్రకటన

(1-వ పేజీ తరువాయి)

సామ్రాజ్య వాదము భారతదేశమునుండి అదృశ్యమైనది. భారతదేశము సత్వంత్ర రాజ్యమైనది. భారతసైనికులు ఇప్పుడు బ్రిటిష్‌వారి తాబేదారులు కాదు. వారు స్వతంత్ర భారత సైనికులు, దేశబలం, శక్తి వీరి బలంపైన ఆధారపడి ఉన్నది. అటు జునఘడ్‌లోనూ ఇటు కాశ్మీర్‌లోనూ భారత సైనికులు తమ శక్తిని చూపించిరి. ప్రాణాలకు సైతం లెక్కచేయక భారత దేశ గౌరవ ప్రతిష్టలను, ఐక్యతను కాపాడుటె సైనికులవిధి."

విమానాశ్రయంవద్ద సమావేశమయిన సంస్థానప్రజల నుద్దేశించి భారతప్రభుత్వ ఏజెంట్ జనరల్ ఇట్లుపన్యసించిరి:

"హైదరాబాదు సంస్థానమును గురించి నాకు అంతగ తెలియదు. కాని మీ కోరికలను, ఆశయములను గ్రహించితిని. హైదరాబాదుప్రభుత్వమునకుగల అవరోధములు ప్రతిబంధకములనుకూడ గుర్తించితిని. భారతదేశముతో హైదరాబాద్ సంస్థానము అనేకమార్గాల పెనవేసుకొని ఉన్నది. కనుక ఆ సంస్థానము భారతదేశ అంతర్భాగము కావలెనని నే నాశించుచుంటిని.

"భారతప్రభుత్వం ప్రతినిధిగ నే నిచ్చట చేయవలసిన పని ఈ ఆశయసిద్ధికి కృషి చేయుట, యథాతథపు ఒడంబడిక ఒకటుండుకులులేక, సాఫీగా అమలుజరుగునట్లు చూచుట. నేడు ఏ ప్రభుత్వము కాలగతిని గానక నెనుకబడి ఉండజాలదు."

మున్షీగారు వెంటనె విమానాశ్రయం నుండి తమ సిబ్బందితో బొలారములోని రెసిడెన్సీ భవనములకువెళ్లిరి. అచటకూడిన ప్రజల హర్షధ్వానములు మిన్నుముట్ట మున్షీగారు భవనముపై భారతప్రభుత్వ పతాకను ప్రతిష్ఠించిరి. భవనముపై భారతసమాఖ్య పతాకతోబాటు హైదరాబాదు సంస్థాన పతాకముకూడా ఎగురుచున్నది.

"ఏ స్వాతంత్ర్యమున కీ పతాక చిహ్నమై విలసిల్లుచున్నదో అట్టి స్వాతంత్ర్య సంపాదనకు భారతప్రజలు అపార త్యాగము చేసిరి. ఈ స్వాతంత్ర్య కేతనము గగన వీధులలో నిశ్చలంగా ఎగురునట్లు చూచుటకు, ఆ పతాకను కాపాడుటకు ఎంతటి త్యాగమును చేయుటకైనను మనము సిద్ధముగ నుండవలెను." అని శ్రీ మున్షీగారు భారతపతాక ప్రాశస్త్య, ప్రాధాన్యముల వివరించిరి.

తరువాత మున్షీ దంపతులు బొలారం రెసిడెన్సీ భవనంలో విందుచేసిరి. విందుకు చాలామంది అధికారులు సకుటుంబముగ హాజరైరి. రాత్రి హైదరాబాదు ప్రభుత్వ ప్రధాని లాయక్ ఆలీగారు మున్షీగారి గౌరవార్థం గొప్పవిందు చేశారు.

వచ్చినవెంటనే మున్షీగారు తమ ఉద్యోగవిధి బాధ్యతలను పత్రికా విలేఖరులకు వివరించి చెప్పిరి. భారత సమాఖ్య హైదరాబాదు సంస్థానముల స్నేహసంబంధముల పెంపొందింప చేయడమే తమ విధియని శ్రీ మున్షీగారీ విధముగ చెప్పిరి.

"హైదరాబాదు సంస్థానమున భారత ప్రభుత్వ ఏజెంట్ జనరల్ నియామకము గురించి అనేక అపోహలు ప్రబలినట్లు కన్పిస్తుంది. బ్రిటను లోగడసామ్రాజ్య రాజ్యముగ సంస్థానమును సైనిక ఆక్రమణలోనుంచినది. సంస్థానమునందలి రెసిడెంటు ఆ బ్రిటిషుసామ్రాజ్య శేషపల ప్రతినిధియె. కాని భారత ప్రభుత్వఏజెంట్ జనరల్ పదవి అట్టిదికాదు. భారతప్రభుత్వమునకు సామ్రాజ్య అపేక్షలు ఇంటగాని బయటగానిలేవు. ఆ ప్రభుత్వము తరపున ఉన్న నేను సామ్రాజ్యతత్వమునకు గాని సార్వభౌమత్వమునకు గాని ప్రతినిధిగా ఇక్కడ ఉండుటలేదు. మేము భాగస్వామ్యమునే కోరుచున్నాం. ఉభయప్రాంతముల ప్రజలు స్నేహముగ నుండకోరిన అట్టి సంబంధముల నేర్పరచుకొనుటకు సూత్రమార్గము లున్నవి. అలాంటిభావమే లేనప్పుడు ఎన్ని ఒడంబడికలు చేసుకొన్నప్పటికిని అట్టి ఒడంబడికలు వారిని మిత్రులుగ చేయజాలవు.

"హైదరాబాదు భారతదేశ అంతర్భాగముగ నున్నది. అవిభక్తముగనె యుండవలెనని మేము ఆకాంక్షించుచుంటిమి. ఆసంబంధము లేవిధముగ నుండవలెనన్నది ఉభయప్రభుత్వములు రాజనీతిజ్ఞతతో నిర్ణయించుకొనవలసి యుండును. సంస్థానాంతరంగిక వ్యవహారములలోను, రాజ్యాంగ వ్యవహారములందును ఏజెంట్ జనరల్ జోక్యం కలిగించుకొనుటకు వీలులేదు. కాని సంస్థానంలోఉంటున్నందున అనేక విషయాల్లో తన మంచిమాటను, ప్రాపకమును వినియోగపరచవచ్చును."

సంస్థానం అన్నివైపులా భారత సమాఖ్య ప్రాంతములున్నను, యూరోపులో ఉన్నవిధముగ సంస్థానము స్వతంత్రముగ నుండజాలదాయని ఒక విలేఖరి ప్రశ్నింపగా మున్షీగారీ విధముగ చెప్పిరి.

"యూరోపును ఖండఖండాలుగా చేసినందువల్లనే గత శతాబ్దంలో అనేక యుద్ధాలు సాగినవి. దాదాపు అన్నిదేశాలు ఈ యుద్ధాల్లో చిక్కినవి. తత్ఫలితముగ విపరీతమైన జననాశనం ఇక్కటులను అనుభవింప వలసి వచ్చినది. ఆ చరిత్రనుండి మనము పాఠము నేర్చుకొనవలెను. 18 వ శతాబ్దపు యూరోపును దృష్టిలో పెట్టుకొని ఆలోచింపరాదు. దేశ విభజనవల్లనే మనకు చాలా నష్టం కలిగింది.

సంక్షుభిత ప్రాంతాల్లో పరిస్థితులు బాధాకరంగా ఉన్నవి. బాధల ననుభవించుచున్న ప్రజలు భారతదేశం అవిభక్తముగ నుండినచో బాగుండెడిదని అనుచుండిరి. కనుక మనము చేయవలసినది దేశము నింకను ఖండఖండములు చేయుటగాక దేశ సమైక్యతకు ప్రయత్నింపవలెను. మతాధిపత్యమును గాని సంఘర్షణలను గాని మనము ప్రోత్సహింపరాదు."

రెసిడెన్సీ భవనములను గురించి ఒక విలేఖరి వేసిన ప్రశ్నకు శ్రీ మున్షీగారీ విధముగ బదులు చెప్పిరి.

"రెసిడెన్సీ భవనములు భారత ప్రభుత్వ ఆధీనములో నున్నవి. ఏజెంట్ జనరల్ కార్యాలయమునకు తగిన భవనములు దొరికినతరువాత ఆ భవనములను హైదరాబాదు ప్రభుత్వమున కిచ్చివేయుటకుభారతప్రభుత్వముసిద్ధముగనేయున్నది. సద్భావం, ఉంటే ఇంతటి గాలిదూరము చెలరేగవలసిన అగత్యము లేకనే సమస్యను పరిష్కరింప వీలయ్యేది. భారత ప్రభుత్వం రెసిడెన్సీ భవనాలను వాపసు ఇవ్వదని అసలు ఎందుకు భావించవలెను. భారత ప్రభుత్వం ఎన్నడూ ఆడినమాట తప్పదు.

బొంబాయిలో వీడ్కోలు

బొంబయి, జనవరి 4: హైదరాబాదులో ఇండియా గవర్నమెంటువారి ఏజంటు జనరలుగా నియమింపబడిన కే. యం. మున్షీగారు బొంబాయినుండి హైదరాబాదుకు స్పెషలు విమానముమీద యీ నెల 5 తేదీని మధ్యాహ్నము బయలుదేరి లీలావతి మున్షీ సతితోను, తమ సెక్రటరీతోను కలిసి వెళ్లెదరు.

నేటి సాయంకాలము బొంబాయిలో వారి గౌరవార్థము దాదూభోరాశాఖకు గురువైన ముల్లాజీసాహెబుగారి సోదరుడు ఇబ్రహీం జైనుద్దీనుగారు విందొసంగిరి. ఈ విందు సందర్భములో మున్షీగారు మాట్లాడుచు యిట్లనెప్పెను.

భారతదేశ వాసులుగా ఇచట నివసించి మహమ్మదీయులందరను గౌరవించబడెదరు. ఇచటహిందూ మహమ్మదీయవిభేదములు లేకుండా అందరును సమానంగా గౌరవింపబడగలరు. ఒకమత సంఘమునకు ఇంకొక మతసంఘముకంటె ఆధిక్యత ఏమన్నీ ఉండదు. పాకిస్తాను ఉద్యమమువల్ల ఉద్భవించిన ద్వేషభావములను మనము మరచిపోవలెను. మన మందరము ఒక్కటే జాతిగా ఏకముకావాలి. ఎవరైనను పాకిస్తాను పేరుచెప్పి శక్తి తారతమ్యములు కలిగియుండనియెడల అట్టివారు భారత ప్రభుత్వ పౌరులుగా గౌరవింపబడుదురు.

సుస్థిర ప్రపంచ నిర్మాణ మునకు మార్షల్ ప్రణాళిక

అమెరికా ప్రభుత్వశాఖ సలహాదారుని హెచ్చరిక

వాషింగ్టన్, జనవరి 5: సుస్థిరమైన శాంతియుతమైన ప్రపంచ నిర్మాణానికి జార్జి మార్షల్ ప్రణాళిక తరణోపాయం కావచ్చునని అమెరికా ప్రభుత్వశాఖ ఇవ్వాళ ఒక హెచ్చరిక చేసింది. ప్రభుత్వశాఖకు సలహాదారుడుగా ఉన్న చార్లెస్ బోహ్లెన్, విస్కాన్సిన్ రాష్ట్రశాసనసభ్యులతో మాట్లాడుతూ యీ హెచ్చరిక చేశాడు.

ఐరోపా పునరుద్ధరణకు అమెరికా తయారుచేసిన ప్రణాళిక కార్యక్రమం సామ్రాజ్యవాద వ్యూహాలకు పూర్తిగా విరుద్ధం. ఈ ప్రణాళికను సామ్రాజ్యతత్వంతో గూడిన ప్రణాళిక అని యితరులు గర్హించడం, అమెరికన్ ప్రజలకు, అస్వాభావికంగా, అసహజంగా కనిపిస్తుంది. ప్రతిఫలమేమీ, తక్షణంగాని ముందు ముందుగాని లేకుండానే, ఐరోపా పునరుద్ధరణకు మీరు త్యాగం చేయాలి అని తమ ప్రభుత్వం తమ్ము అర్థిస్తున్న సంగతి అమెరికన్లకు తెలుసు. ఈనాడు ఐరోపా పునరుద్ధరణ కృషిలో సోవియట్ రష్యాగాని తదుపక్రమ రాజ్యకూటమిగాని మనకు తోడ్పడుతాయని ఆశించ వీలులేదు. సోవియట్ రష్యా తనదృష్టిలో పెట్టుకొన్న లక్ష్యాలన్నింటికి మొట్టమొదటి లక్ష్యం యీ ప్రణాళికను విచ్ఛిన్నం చేయడమే నన్న సంగతి మనకు తెలుసు.

పాశ్చాత్య యూరప్‌ఖండం, తడబడి, తుడకు పతనమైపోతే, దాని ఫలితాలు అమెరికాకు చాలా విషమంగా ఉంటాయి. ముఖ్యంగా, ఇప్పుడు యావత్తు యూరప్ పునరుద్ధరణ కార్యక్రమానికి యెంత మొత్తం వ్యయమౌతుందని అంచనా వేశామో, అంతకన్నా యెక్కువ మొత్తం ఒక్క సంవత్సరం, అమెరికా జాతీయ రక్షణకు వ్యయపరుపవలసి ఉంటుంది.

ప్రస్తుత క్లిష్ట ప్రపంచ పరిస్థితుల్లో, సుస్థిరమైన, శాంతియుతమైన ప్రపంచ నిర్మాణానికి మార్షల్ ప్రణాళికను అమలు పర్చడంకన్నా ఉత్తమమైన అవకాశం మరొకటి లేదు."అని బోహ్లెన్ అన్నాడు.

మార్షల్ ప్రణాళికను త్రోసిపుచ్చాలని రిపబ్లికన్లు ప్రయత్నిస్తే అది చేతులారా ట్రూమన్‌

మెంబరు.

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

ధర్మవరంవద్ద గ్రెయిన్ షాపుకు సరకును గం తోలుట, మొదలైన యేర్పాట్లు

ధర్మవరమువద్ద గ్రెయిన్ షాపుకు

1-2-48 మొదలు ఆరునెలల వరకు గానియీలోపుగా గ్రెయిన్ షాపు యెత్తివేసినచో అంతవరకుగాని, సరకును తోలుట మొదలైన యేర్పాట్లకు, సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

టెండర్లు నిర్లిప్తఫారములో పంపవలెను. ఫారము ఖరీదు ఒక్కొకటి రు 1/- సరకు సొమ్ము మద్రాసు, పార్కుటౌన్‌వద్ద యీ రైల్వే పేమాస్టర్ అండ్ కాషియర్‌వద్ద చెల్లించవలెను.

టెండరుఫారము ఖరీదుక్రింద చెల్లించిన సొమ్ముకుగాను పేమాస్టర్ అండ్ కాషియర్‌గారిచే యివ్వబడు ఆఫీషియల్ రశీదును దిగువ సంతకముచారు ఆఫీసులో చూపించి, టెండరుదారులు, కంట్రాక్టు షరతులు నిబంధనలతో సహా టెండరుఫారములను పొందవచ్చును. టెండరుఫారము ఒకరిది మరియొకరికి మార్చుకొనగూడదు. దాని ఖరీదు తిరిగి వాపసు యివ్వబడదు.

పూర్తిచేసిన టెండర్లు తీసుకొనుటకు ఆఖరుతేది 12-1-48 సా॥ 3 గం. లు.

Madras 3—1—48 | **Dy. General Manager,** (Grain shops)

మలబద్ధకమునకు

గులాబీ ప్రభ శరీరారోగ్యమునకు రక్తశుద్ధి అత్యవసరము. నిత్యము విరేచనము సాఫీ కానిచో రక్తమువెడి అనేక వ్యాధులు కలుగును. మా "గులాబీ ప్రభ" కొన్ని దినములు నిత్యమురాత్రి పరుండబోవునప్పుడు తీసినచో ఉదయమే కాల విరేచనము సాఫీ యగును. శరీరమునకు హాయినిచ్చును. ఇందు నేపాళము మొదలగు తీవ్ర పదార్థములు చేరియుండలేదు. పథ్యం లేదు. వీసా రూ. 3/- పోస్టుఖర్చు 12 ఆణాలు వేరు.

చరకాశ్రమం — ఆయుర్వేద ఫార్మసీ 48-పాక్కురోడ్డు — — — **బెజవాడ**

బహిరంగ ప్రకటన

ఇందువలన అందరికి తెలియ జేయడమేమనగా:-మా బెజవాడ బ్రాంచి తాలూకు అన్నివ్యవహారములు నడుపుటకు **శ్రీ మల్లెల సూర్యనారాయణ & అల్ల చౌదరి** గార్లను మ్యానేజింగ్ ఏజంట్సుగా 1-1-48 తేదినుండి నియమించినాము.

పై మేనేజింగ్ ఏజంట్సుగాని యితరులు ఎవరు గాని మా తరపున అప్పుగా తెచ్చుటకుగాని, మా పరపతిని ఏ విధముగానైనను వుపయోగించుటకుగాని అధికారము పొందియుండలేదు.

గోపీనాథ్ ట్రేడింగ్ కంపెనీ,
హెడ్డాఫీసు:-మద్రాసు.
బ్రాంచీలు:- నెల్లూరు బెజవాడ.

ఇప్పుడు మావద్ద దొరకును
కొత్తమోడలు
RCA థియేటర్ ఎక్విప్‌మెంట్లు
PG 230 — PG 230

RCA

వివరములకు :
పెల్ సర్వీస్
1/18 మౌంట్ రోడు, మద్రాసు 2

ఉత్తమమైన రకము! చౌకధర!!
విప్పుపెట్టెలు
ఏర్పరచికమిషనుతో "స్టాండర్డు" మరియు "కాకా" బ్రాండు నిప్పుపెట్టెలు చౌకరేట్లలో దొరకును. కొలది ఏజెన్సీలు మాత్రమే ఖాళీగా వున్నవి. వివరములకు
SOUTHERN INDIA MATCHES MFG. CO., (Regd.) CLOSEPET.

ఉచితము
ప్రెంచి న్యూగోల్డు వగయి ఆమ్యులకు యేజంట్లు కావలెను. ఒకజత గాజులు, ఒకజత చెవులపోగులు రెండు బొంబాయి ఫాషన్ పుంగరాలు ఒక లాకెట్ కాంపిటిషనుగా పంపబడును. క్యాటలాగుకు వ్రాయండి. ఉచితంగా పంపబడును.
BHAI & CO., Meerut.

కుష్ఠు బొల్లి
వగైరా మేహమచ్చలు, సెగ, సవాయివ్యాధులకు, గ్యారంటీచికిత్స క్యాటలాగు ఉచితం జి.వి. రెడ్డి, ప్రొప్రయిటరు. బి రెడ్డి & కో, (రిజిస్టర్డు) గోపాలపురం, తూ॥గో॥జిల్లా.

ఢిల్లీ అసెంబ్లీ బడ్జెటు సమావేశం

కార్యక్రమ వివరములు

ఢిల్లీ, జనవరి 5: ఢిల్లీ అసెంబ్లీ బడ్జెటు సమావేశము జనవరి 28 తేదీ నుండియు ఆరంభమగును. ఈ సమావేశములో జరగవలసిన వ్యవహారకార్యక్రమము విశేషముగా నున్నది. ఈ సమావేశము ఏప్రిలు మొదటివారమువరకు జరుగుటకు నిర్ణయింపబడినది. రెండు సెలెక్టుకమిటీలు ఒక్కసారిగా నేడు సమావేశమైనవి.

(1) ఎలక్ట్రిసిటిసప్లయినిగూర్చిన చిత్తుచట్టమును పరిశీలించెడి సెలెక్టుకమిటీ. ఇది ఇంకా కొన్నిరోజులు సమావేశంఅవుతూ ఉంటుంది.

(2) దంతవైద్యుల చట్టమును పరిశీలించెడి కమిటీ. ఈ కమిటీ చర్చ నేటితోనే ఒకరోజులో సమాప్తమైనది. కనీస పుచేతనప్రమాణ చిత్తుచట్టమును పరిశీలించెడి సెలెక్టుకమిటీ జనవరి 8 తేదిని సమావేశమగును. భారతీయ సైన్యదళ నిబంధనలను, విమానదళనిబంధనలను పరిశీలించెడి సవరణ చట్టమును పరిశీలించెడి కమిటీ జనవరి 12 తేదిని సమావేశమగును. పరిశ్రమల పెట్టుబళ్లు చట్టపరిశీలన కమిటీ 19 తేదిని సమావేశమగును. బొమ్మధశాలల చిత్తుచట్టం కమిటీ జనవరి 12 తేదిని కార్మికులకు ప్రభుత్వ ధీమా చట్టకమిటీ 15 తేదిని ఓడరేవుల కార్మిక నిబంధన చట్టము జనవరి 20 తేదీని బాంబే దరవనదీప్రాంత కార్పొరేషను చట్టము జనవరి 23 తేదీని సమావేశమగును. ఢిల్లీ అసెంబ్లీ సమావేశమగునాటికి యీ కమిటీలు తమ నివేదికలను సమర్పించవలెను.

ఈ క్రింది చట్టములు సభలో ఇదివరకు చర్చింపబడక ఇంకా మిగిలియున్నవి (1) బ్యాంకింగు కంపెనీల చట్టము (2) భీమా సవరణచట్టం (3) భారతసైన్య విమానదళ సవరణచట్టం (4) పరిశ్రమల పెట్టు బళ్లసంస్థనుగూర్చినచట్టం (5) రాష్ట్రీయదివాలా నిబంధనలచట్టం (6) న్యాయవాదిసంఘముల సవరణచట్టం (7) హిందూ ధర్మశాస్త్ర సవరణచట్టం (8) దంతవైద్యులచట్టం (9) ఓడరేవుల పరిపాలనచట్టం (10) ఢిల్లీ, అజ్మీరు మీర్వారుభూమి అభివృద్ధిచట్టం (11) ఔషధశాలలచట్టం (12) విద్యుచ్ఛక్తి సప్లయిలచట్టం (13) ఛాట్టరీలచట్టం (14) దామోదరవాలీ కార్పొరేషనుచట్టం ఇవి అన్నియూ ప్రభుత్వసభ్యులచే ప్రతిపాదింపబడుచట్టములు. ఇవిగాక అనధికారసభ్యులు ప్రతిపాదించెడి యీ క్రింది చట్టములు కలవు. (1) పండిట్ ఠాకూరుదాస్ భార్గవగారి బాల్యవివాహ నిరోధసవరణచట్టం (2) భార్గవగారు ప్రతిపాదించె ఇండియన్ పీనల్ కోడ్డు, క్రిమినలు ప్రొసీజరుకోడ్డు సవరణచట్టం (3) రామసహాయగారి క్రిమినలు ప్రొసీజరు కోడ్డు సవరణచట్టము (4) టి. ఏ. రామలింగం చెట్టిగారి న్యాయవాదుల నిబంధనల సవరణచట్టము (5) రామలింగ చెట్టిగారి భీమా సవరణచట్టము (6) పండిట్ మకుట బిహారీలాలు భార్గవగారి ఇండియను పీనలు కోడ్డు సవరణచట్టము (7) దుర్గాబాయిగారి రాష్ట్రీయ దివాలాకోరుల చట్టము (8) పటాస్కరుగారి హిందూస్త్రీల బలాత్కార అన్యమతస్వీకార నిరోధనచట్టము (9) డా॥ పి. యస్. దేశముఖుగారి ఇండియను కంపెనీల సవరణచట్టము (10) రామసహాయగారి ఇండియను పీనలుకోడ్డు సవరణ చట్టము (11) పండిట్ ఠాకూర్దాసు భార్గవగారి క్రిమినలు ప్రొసీజరుకోడ్డు సవరణ చట్టము (12) అనంతశయనం అయ్యంగారి క్రిమినలు ప్రొసీజరుకోడ్డు సవరణ చట్టము (13) మోహనలాలు సక్సేనాగారి హిందూ అంతర్వర్ణ వివాహ చెల్లుబడి చట్టము అనంతశయనం అయ్యంగారు క్రిమినలు జాతుల రద్దుచట్టమును భారతదేశ న్యాయవాద సంఘముల సవరణచట్టమును కూడా ప్రతిపాదించుటకు అనుమతికోరిరి. దేశముఖుగారు స్వేచ్ఛలు వివాహచట్టమునొకటి ప్రతిపాదింప గోరిరి.

రైల్వే బడ్జెటు

ఫిబ్రవరి 6 తేదిని రైల్వేబడ్జెటు ప్రతిపాదింపబడును. ఫిబ్రవరి 19 తేదిని చర్చలు జరుగుటకు నిర్ణయింపబడెను. 20, 21, 23 తేదీలయందు వేర్వేరు మొత్తముల గ్రాంట్లు మంజూరు చేయబడును.

ఇండియా ప్రభుత్వ బడ్జెటు

ఇండియా ప్రభుత్వ బడ్జెటు ఫిబ్రవరి 28 తేదిని ప్రతిపాదింపబడును. దాని విషయమై మార్చి 3, 4 తేదులయందు సూక్ష్మముగా చర్చ జరుగును. మార్చి 5, 6, 8, 10, 11, 12 తేదీలయందు వివిధశాఖల గ్రాంట్లు చర్చింపబడి మంజూరు చేయబడును.

ఫిబ్రవరి 4 తేదీని అనధికార సభ్యుల తీర్మానములు కొన్ని చర్చింపబడును. ఆ తీర్మానములలో ఏవి చర్చకు రావలెనో జనవరి 19 తేదీన బాలట్లద్వారా నిర్ణయింపబడును. ఫిబ్రవరి 7 తేదీని మరికొన్ని అనధికార తీర్మానములు చర్చింపబడును. ఈ తీర్మానముల తాలూకు బాలటు నిర్ణయము జనవరి 31 తేదిని జరుగును.

"కంట్రోళ్లు ధనికులకు వరప్రసాదము, బీదలకు మహాసర్వదాయకము"

ఆహారవస్తువులపై కంట్రోల్ తొలగింపవలెనని మహాత్ముని హెచ్చరిక

న్యూఢిల్లీ, జనవరి 5: నేడు మహాత్ముని నూనదినమగుట చే ఆయన ప్రార్థనసభలో ఉపన్యసింపలేదు. ఆయన పంపిన సందేశమును సభవారికి చదివి వినిపించిరి. తన సందేశములో మహాత్ముడు కంట్రోళ్ల తొలగింపుకు అభినందించు అసంఖ్యాకములగు లేఖలలో ఒక్కదానిని, సుప్రసిద్ధ వర్తకుడు ఆంగ్లములో వ్రాసిన దాని నుల్లేఖించెను.

లేఖలో ఈ క్రిందివిషయములుకలవు: కంట్రోళ్లు తొలగించుటవల్ల వివిధరకములైన చక్కెర, బెల్లంధరలు నూటికి 50 వంతులు తగ్గినవి. గోధుమ, బసుమతీ బియ్యము, మొక్కజొన్న ధరలు బాదాపు 100 కి 50 వంతులు తగ్గినవి. కాయధాన్యములు, పప్పు దినుసుల ధరలు, నూనె ధర తగ్గినవి. ఉన్ని పట్టుబట్టల కంట్రోళ్ల తొలగింపువల్ల మార్కెట్లు ఆబట్టతో నిండియున్నవి. పట్టు ఉన్నిబట్టల ధరలు అధమపక్షము 100 కి 50 వంతులు కొన్ని సందర్భములలో 100 కి 66 వంతుల వరకు తగినవి ప్రత్తిబట్ట, నూలుపై కంట్రోళ్లు తొలగిపోవునని అనుకొనుటవల్ల ఈబట్ట, నూలుధరలు క్రమక్రమముగా పడిపోవుచున్నవి. చక్కెర కంట్రోలు తొలగింపు మూలమున దేశవ్యాపిన వాతావరణములో బట్టధరలుగూడ తగ్గుచున్నవి. ప్రత్తిబట్టపై కంట్రోలు పూర్తిగా తొలగించిన యెడల బట్టల ధర తగ్గుటమాత్రమేగాక నాణెమైనబట్టలుతయారగును. నాణెమైనబట్టలు తయారు చేయుటకు మిల్లు యజమానులు అహమహమిక జూపవలసియుండురు. సప్లయి పుష్కలముగా నుండును. ప్రత్తిబట్టలపై కంట్రోళ్ల తొలగింపును విజయవంతము గావించుటకు అధమపక్షము మూడేండ్లవరకు విదేశములకు దాని ఎగుమతిని పూర్తిగా నిషేధింపవచ్చును. అన్ని ఆహారధాన్యములు, ప్రత్తిబట్ట, నూలుపై కంట్రోలు తొలగించుటకు ప్రభుత్వశాఖల లెక్కలగారడి అడ్డుగా నుండగూడదు. యుద్ధసమయమున పెట్రోలు రేషనింగు అవసరమయ్యెను. పెట్రోలు రేషనింగువల్ల, రవాణాపద్ధతిలో గుత్తయుండుటవల్ల రవాణా కంపెనీలవారు డబ్బు పోసికొనుచున్నారు. జనసామాన్యముయొక్క జీవితము తారుమారైనది. పెట్రోలురేషనింగు వుండవలెనని కోరుచున్నది ఒక్క రవాణాకంపెనీలు మాత్రమే. కోటానుకోట్ల ప్రజలకు దానితోనెట్టి సంబంధము లేదు. ఒక్క మార్గమునకుమాత్రమే లైసెన్సుకల మోటారుయజమాని ఒక్క మోటారుపై నెలకు 10 నుండి 15 వేల రూపాయలు సంపాదించుచున్నాడు. కంట్రోలు తొలగినయెడల అతడు 300 రూపాయలకంటె యెక్కువ సంపాదింప జాలడు. కంట్రోళ్లు తొలగునట్లుచేసి దుర్భర కష్టముల నందుచున్న మానవకోటిని రక్షింపుడు. అప్పుడు దేశము సంపన్నులగు కొద్దిమందికి మాత్రమేగాక కోటానుకోట్ల సామాన్య జనమునకుగూడ నివాసయోగ్యమైనదిగా నుండును. యుద్ధ సమయమున కంట్రోళ్లు అవసరమయ్యెను. స్వతంత్రభారతములో వానికి స్థానముండరాదు."

మహాత్ముని వ్యాఖ్య

ఈ లేఖను పురస్కరించుకొని మహాత్ముడిట్లు చెప్పెను: "ఈ వణిజుడు తెలిపిన లెక్కలు నాకు అప్రతిహతమైనవిగా కనబడుచున్నవి. ఈ నమ్మకము అజ్ఞానజన్యము కావచ్చును ఒకవేళ నా నమ్మకము అజ్ఞానజన్యమే యైనయెడల సూక్ష్మబుద్ధి కలవారు మీరులెక్కలు పంపి ఈ అజ్ఞానమును తొలగింపదగుదురు. అభిజ్ఞులుమారి ఆమోదమును పొందినవనుటచే పైని తెలుపబడిన అంశములను అంగీకరింప నేను సాహసించితిని. జనసామాన్యము ఒకదానిలో నమ్మకగలిగియుండి, అది జరుగవలెనని కోరునప్పుడు ప్రజాసత్తాకములో పిలికిత

ఫిబ్రవరి 11 తేదిని అనధికార సభ్యుల చిత్తుచట్టములు చర్చకు వచ్చును. వీటి తాలూకు బాలటు నిర్ణయము జనవరి 26 తేదిని జరుగును. ఫిబ్రవరి 25 తేదీని కొన్ని అనధికార సభ్యుల చిత్తుచట్టములు చర్చకు వచ్చును. వీటి తాలూకు బాలటు నిర్ణయము ఫిబ్రవరి 10 తేదిని జరుగును.

అసెంబ్లీ సభామందిర విస్తరణ

అసెంబ్లీసభా మందిరమును విస్తరించి పెంపు చేయుచున్నారు. ఈ కొత్త ఏర్పాట్లు సభ సమావేశం నాటికి పూర్తియగును కనుక సభ్యులు విశాలంగా కూర్చుండుటకు అవకాశముండును. మందిర మంతయును నలువైపులా 10 లేక 12 అడుగులు వెనుకకు పెంచబడుచున్నది. 244 మంది సభ్యులు విశాలంగా కూర్చుండుటకు ఏర్పాట్లు జరుగుచున్నవి. ఇదివరలో 152 మంది సభ్యులకు మాత్రమే జాగాఉండెను.

మునకు స్థానములేదు. ప్రజాప్రతినిధులైనవారు ప్రజల కోర్కెలకు రూపాంగిగి, అని సాధ్యమగునట్లు చేయవలసినవారు మాత్రమే.

పెట్రోలు

ప్రపంచమునందలి పెట్రోలు ఉత్పత్తి యంతటిలో భారతదేశమునకు 100 కి ఒక వంతుమాత్రమే లభించుచున్నదని చెప్పుచున్నారు. ఇంతమాత్రము చేత మనము నిరాశ, నిస్పృహజెందవలసిన అవసరమేమియులేదు. నూటికి ఒకవంతు మాత్రమే లభించుచున్నప్పటికి మనమోటారులు నడుచుచునేయున్నవి. మనదేశము యుద్ధప్రియమైన దేశము కాకపోవుటచేత మనకు యింతకంటె యెక్కువ అవసరములేదని, ఒకవేళ అవసరమై పెట్రోలు ఉత్పత్తి యథాపూర్వముగా నుండినయెడల ప్రపంచమునకు పెట్రోలు ఱ్ఱామువచ్చునని యిందువల్ల తెలియుచున్నదా? జ్ఞానము బొత్తిగా లేనందుకు విమర్శకులు నన్ను పరిహసింపకుందురు గాక! వెలసుపై నేను అన్వేషించుచున్నాను. నా అజ్ఞానాంధకారమును దాచుకొన్నయెడల యిట్టి అన్వేషణగావింపజాలను. ఇచ్చట యుక్తమైన ఒకప్రశ్న ఉదయించుచున్నది. మన పెట్రోలు కోటా బహుస్వల్పమైనయెడల దొంగబజారు సప్లయి తరగ నిదిగానెట్లున్నది? అవసరమైన రవాణా అడ్డు ఆపులేకుండా యెట్లు జరుగుచున్నది?

నిజమే యైనయెడల, నా విలేఖరి తెలిపిన విషయములు ఆశ్చర్య సంజనకముగానున్నవి. ఈ కంట్రోళ్లు ధనికులకు వరప్రసాదముగా నున్నవి. ఎవరికై అవి అమలుచేయబడుచున్నవో ఆబీదలకు పీడాకరముగానున్నవి. గుత్తల సంగతి నిజమైన యెడల, నా విలేఖరి తెలిపిన విధమున అవి జరుగుచున్న యెడల ఒక్క తృటికాలమైనను ఆలోచింపకుండా వానిని రద్దుచేయవలసియున్నది.

ఇంక బట్టలకంట్రోలు విషయమైనాల్గు మాటలు చెప్పెదను. బట్టల కంట్రోలుకు అనుకూలమగు వాదమొక్కటిగూడ లేదు. మన స్వాతంత్ర్యచిహ్నముగా ప్రశస్తికెక్కిన ఖద్దరు విస్మృతిపథములో పడిపోవునన్నయెడల మనకు కావలసినంత ప్రత్తికలదు. మన గ్రామములలో సమర్థతతో రాట్నముపై నూలు తీయువారు, నైపుణ్యముతో మగ్గములపై నూలు నేయువారు కొల్లలుగా నున్నారు. మనకు కావలసిన బట్టయంతయు సులువుగా, గొప్పరవాణా సౌకర్యము లేమియు అవసరము లేకుండా మనకు లభ్యమగును. పాత పరిపాలనలో (బ్రిటిష్ పరిపాలన) రైల్వేలు మొదట సైనికులకు, వారికి కావలసిన ఆయుధములను తీసికొని పోవుటకు అవసరమయ్యెను. తరువాతి వస్తువులు ఎగుమతిచేయు రేవులకు ప్రత్తిబేళ్లను రవాణా చేయుటకును, విదేశములనుండి దిగుమతియైన కాలిలో గుడ్డలను దేశములో పంపకం చేయుటకును అవి అవసరమయ్యెను. చేతితో వడికినేసిన మన కాలికోగుడ్డను, ఖద్దరని ప్రసిద్ధిజెందిన దానిని మన గ్రామములలో ఉత్పత్తిచేసికొని, గ్రామములలోనే విస్తారంగా వినియోగించుకొన్నయెడల ఈ కేంద్రీకరణయంతయు అనావశ్యకమగును. మన సోదరీతనమును మన అజ్ఞానమునులేదా ఈ రెంటిని కప్పిపుచ్చుకొనుటకై మన గ్రామస్థుల నేడా ఉద్ధరించెదరని ప్రగల్భములు కొట్టకుండెదరుగాక!"

(ఆ ప్రె)

వి. కె. కృష్ణమీనన్

మదరాసు, జనవరి 5: లండనులో ఇండియా ప్రభుత్వ ప్రతినిధిగానున్న, వి. కె. కృష్ణమీనను గారు నిన్న సాయంకాలం రాయపురంలో ఎస్. ఎం. ఐ. ఎ వారి సంఘసేవాశాఖ ప్రారంభించుచు, ప్రభుత్వంవారే పేదరాష్ట్రపునం చేరీలు పరిశుభ్రంచేసి అభివృద్ధిచేసే పూచీ వహించినచో యిటువంటి సంఘాలకు పనియుండదని, డాక్టరులు తామసుగారు (మంత్రి) అధ్యక్షత వహించిరి.

ఇరుము వక్తలు తమ గౌరవార్థం చేసిన విందులో ప్రసంగించుచు, మీనను గారు పల్లెటూరులు ప్రజలు మనదేశంలో ఉత్పత్తిని ఎక్కువచేయుటకు ప్రయత్నించాలనియు, పల్లెటూరుల అభివృద్ధి దేశాభివృద్ధి ఒక్కటేగాని భిన్నా దృశ్యములుగ నెంచరాదనియు చెప్పిరి.

వేదేరీలోనున్న కేరళ సమాజవారి సన్మానానికి ప్రత్యుత్తర మొసంగుచు, మళయాళీలు ప్రపంచమంతా వ్యాపించియున్నారనియు, వారిని ప్రత్యేక తరగతిగా నెంచి భారతీయ పౌరత్వమునుండి కేటాయించి యుంచుటకు ప్రయత్నించినచో చాలనష్టం కలుగునని సలహా చేసిరి.

మంచూరియాలో పునర్విజృంభణకు

కమ్యూనిస్టు సన్నాహాలు

నాన్‌కింగ్, జనవరి 5: హోంకోకు 125 మైళ్ల పడమరగా పానీసమీపంలో యాంగ్‌ట్సేనది ఎనుపగట్టు, బ్రహ్మాండమైన కమ్యూనిస్టుసేన దాటింది. యీ ప్రాంతంలోనే కమ్యూనిస్టు సౌకాబలం సమీకరింప బడుతున్నదని వార్తలు వస్తూన్నాయి. హోంకోకు యాంగ్‌ట్సేనదికి దక్షిణంగానున్న, హునాన్ రాష్ట్రంలో కమ్యూనిస్టులు ప్రవేశించవచ్చని యీ వార్తలనుబట్టి యిక్కడ అనుకొంటున్నారు. మంచూరియా రంగంలోగూడా కమ్యూనిస్టు సైనికసంచలనం తిరిగి ప్రారంభమైనట్లు తెలుస్తున్నది ముక్డెన్ కు వాయవ్యంగా 170 మైళ్ల దూరంలో ఉన్న చాంగ్‌చున్ నగరంపై కమ్యూనిస్టులు, సర్వశక్తులను ప్రయోగించి దాడి ప్రారంభిస్తారని యిక్కడ భావిస్తున్నారు. ఈ ప్రాంతంలో అమెరికన్ సైనిక శిక్షణ పొంది, అమెరికన్ ఆయుధ సంపత్తిగలిగిన ప్రభుత్వ సేనలున్నాయి.

హునాన్ రాష్ట్రంలో వివిధముఖాలుగా దాడి ప్రారంభించగానికి కమ్యూనిస్టు సేనాని జనరల్ లీపాంగ్ సన్నద్ధంగా ఉన్నాడని తెలుస్తున్నది. ఈయన ప్రధాన సైన్యం తాపిషాన్ పర్వత ప్రాంతంలో చక్రబంధమందు చిక్కుపడి ఉన్నది.

మధ్య హోపే రాష్ట్రంలో రాజధాని పాటింగ్ వద్ద యుద్ధపరిస్థితి మందగించింది. పాటంగ్, పెయిపింగ్ రైలుమార్గం వెంబడి కమ్యూనిస్టులను తుడిచిపెట్టి ప్రభుత్వసేనలు విజయాన్ని పొందడంతో యిక్కడ పరిస్థితి కొంతవరకు ప్రశాంతంగా ఉన్నది.

చైనాప్రభుత్వం సురక్షితంగానే ఉన్నదట

కొమింటాంగ్ (ప్రభుత్వపార్టీ) పతనమయ్యే ఉపద్రవమేమీ లేదనీ, ప్రస్తుత ప్రభుత్వం సురక్షితంగానే ఉన్నదని జనరలిస్మో చాంగ్‌కైషేక్ ప్రభుత్వ విమర్శకులకు సమాధానంగా అన్నాడు.

చైనాలో ధనోల్బణవిషమస్థితి

చైనాలో ప్రధానపట్టణమైన షాంగ్‌హైలో ఒకకుటుంబానికి ఒకవారానికి సరిపడే బియ్యంఖరీదు 4 లక్షల చైనాడాలర్లన్నా॥ అమ్మకం జరుగుతున్నదని, యీవిధ రీతి ధరలను తగ్గించడానికి ఉత్తర్వులు జారీచేయాలని కోరుతూ షాంగ్‌హై మేయర్, చైనాప్రధానికి ఒకతంతి పంపాడు. ఇప్పటి మారకం రేటుప్రకారం 13 లక్షల 50 వేల చైనాడాలర్లు 50 రూపాయలకు సమానం.

ఆయుర్వేద ప్రాశస్త్యం

లక్ష్మీపతిగారి ప్రారంభోపన్యాసం

పాలకొండ, జనవరి 5: "వైద్యములో మనకు అవసరమగు ప్రతివిషయము ఆయుర్వేదవైద్యములో యిమిడియున్నదని దేశములోని ప్రజలందరు యిప్పుడు తెలుసుకొనుచుకి. ఆయుర్వేద వైద్యపద్ధతియొక్క గొప్పతనము తోగనిదానినుగూర్చి గ్రహించు విధానములోనే యున్నది ప్రస్తుత నవీన శాస్త్రజ్ఞులు ఆయుర్వేదములో తెలుసుకొనవలసిన విషయములెన్నియో ఉన్నవి. నవీన శాస్త్రజ్ఞులలో నొకరగు సర్ సి. వి. రామన్ గారు శాస్త్ర (సైన్సు) మహాసభలో ఉపన్యసించుచు, రసములు నాలుగేనని, అందులో కారము ఆరోగ్యమునకు భంగకరమని చెప్పినట్లు తెలిసినది. దీనినిబట్టి ప్రఖ్యాత శాస్త్రజ్ఞులు సర్ సి. వి. రామన్ గారికి ఆయుర్వేదములోని ప్రాథమిక సూత్రములుకూడ తెలియనవి స్పష్టమగుచున్నది." అని అఖిలభారత ఆయుర్వేదమహాసభ అధ్యక్షులు డా॥ లక్ష్మీపతిగారు యిక్కడ మొన్న జరిగిన ఆంధ్రరాష్ట్ర ఆయుర్వేదపరిషత్ 17 వ మహాసభను ప్రారంభించుచు ఉపన్యసించిరి. ఆయుర్వేదాచార్య శ్రీ విశ్వేశ్వరశాస్త్రిగారు అధ్యక్షత వహించిరి. మహాసభకు ఆయుర్వేదములో ప్రఖ్యాతిబడసిన అనేకులు హాజరైరి. రాజవైద్య శ్రీ అల్లింగ సూర్యప్రకాశరావుగారు జాతీయపతాక నెగురవేసిరి. శ్రీ అల్లింగ దామోదరరావుగారు ప్రతినిధులకు స్వాగతమిచ్చిరి. ఆయుర్వేద విద్యార్థులకు, సైద్యులకు యిటువంటి మహాసభలు ఎంతో అవసరమని శ్రీ వి. రామానుజస్వామిగారు తమ ఉపన్యాసములో చెప్పిరి. శ్రీ లక్ష్మీపతిగారు ఇంకా యిట్లు ఉపన్యసించిరి.

"సుశ్రుతుడు పరిశోధన అనంతరమే రసములు ఆరని ఆయుర్వేదము నిర్ణయించినది. ఈ ఆరు రసములలోను ఒక్కొక్క రసము ఆరు ఋతువులలోను ఒక్కొక్క ఋతువుకు అనుగుణముగా నుండునని కూడ ఆయుర్వేదము నిరూపించినది. కారములో కొన్ని చెడు లక్షణము లున్నప్పటికి కొన్ని మంచి లక్షణములు కూడగలవు. ఇది జీవాణువులకు ఉద్రేకము కలిగించును. జీవాణువులు, క్రిములు పెరుగుదలను తగ్గించుటకు తోడ్పడును. జీవాణువుల, క్రిముల పెరుగుదలను కారము అదుపులో నుంచును. ఏ మంచి వస్తువునైనను మనము అతిగావాడిన అది నిశ్చయముగా చెడు ఫలితములనే యిచ్చును. ఆయుర్వేద పరిజ్ఞానముతో నవీన శాస్త్రములు శోభించుననుటకు సందేహములేదు. పూర్వము మాదిరిగా మనం యిప్పుడు జానిసత్వములో లేము. స్వతంత్రులమైనాము. దేశీయమైన ఆయుర్వేద వైద్యమే మన ప్రజల కెక్కువ ఉపయోగపడుచున్నదను విషయం అందరూ తెలిసినదే. పాట్నాలో జరిగిన అఖిలభారతసైన్సు కాంగ్రెసుకు అధ్యక్షతవహించిన చర్రామనాథ ఛోప్రాగారు, ప్రస్తుత ఇంగ్లీషు వైద్యవిధానము మనదేశీయుల కెక్కువ ఉపకరించదనీ, ఆయుర్వేద వైద్యవిధానమే మనదేశీయులకు ఎక్కువ ఉపకరించునని చెప్పిరి. ప్రస్తుతము దేశములో లక్షలకొలదిగా ఉన్న ఆయుర్వేద వైద్యులకు నవీనశాస్త్ర పద్ధతులలో శిక్షణ యిచ్చిన పిమ్మట దేశమునకు బాగా ఉపకరించగలరని కూడ ఛోప్రాగారు చెప్పిరి. రాష్ట్ర, కేంద్రప్రభుత్వములు ఛోప్రాగారి సలహాను కార్యరూపములో పెట్టగలవని నిశ్చయించుచున్నాను. ప్రస్తుతం మనం ప్రజలకు చేయవలసిన సేవ ఎంతో ఉన్నది. కాశ్మీర్ యుద్ధము యింకా కొంతకాలము వరకు సాగు సూచనలు కనుపించుచున్నవి. మన మందరం తగిన సాధనసంపత్తితో అక్కడి ప్రజలకు సేవచేయుటకు సిద్ధముగా నుండవలెను."

మదరాసు ధరలు

మదరాసు, జనవరి 6:

వేరుసెనగ : (581 పౌ 1-కి ఎక్సు కోస్తా గిడ్డంగులు) మెషిన్ (సేల్స్‌టాక్సుతోసహా) రు. 141-0-0 142-8-0

వేరుసెనగనూనె : ఎక్సుపెల్లర్ (సేల్స్‌టాక్సుతో సహా)
బజారు "సమ్మర్" రు 300-0-0 302-0-0
ఆముదం బజారుడెలివరి ఎక్సుపెల్లర్ డర్ ఇంగ్లీషుకొండి 500 పౌనులు గలది రు. 340-0-0 345-0-0
టింకొయనూనె (39 పౌను గల డబ్బా) రు. 25-4-9,

బంగారు-వెండి నేటి మధ్యాహ్నం 1 గంటకు సవరను 1-కి ఎడ్వర్డు బొమ్మ సేల్సుటాక్సుతో సహా వెల 68-8-0 పెట్లా బంగారు తులం 105-6-0 మూసబంగారు 104-0-0. నీనువెండి తులం 100-కి (రెడి) 171-8-0 తులం వెండి 1-కి 1-12-0.

పంచదార
100 పౌన్లు "కుబాను" రూ. 46-10-6

మద్రాసులోహపుమార్కెటు

ఇనుము కమ్మిచీలలు 1" × 15 జి. 0-6-7; 1¼" × 16 జి. 0-7-0; 1½" × 18 జి లేక 14 జి. 0-5-1; 2" × 10 జి. లేక 12 జి. 0-4-11; 8" నుండి 6" పౌను 1 కి 0-4-6. ఇనుముకొయ్య మరచీలలు పిలింగ 1 కి 0-14-0 నుంచి 2 రూ. సుళాయిలు యిత్తడిమూతలు ½" రూ 2-0-0, ¾" రూ 2-8-0 నుండి రూ 8-8-0. (రబ్బరుమూతలు) ఆయిల్ యస్. యస్. నూనెకు సంబంధించిన పరికరములు హండ్రెడ్ వెయిట్ 1 కి ¾ పైగా రూ 13-4-0 ½" రూ 13-7-0 ⅝" 14-8-0 ¼" రూ 17. గాల్వనైజ్డ్ లేకులు హండ్రెడ్ వెయిట్ 1 కి 16 జి. రూ 17-8-0 24 జి. రూ 18-4-0 26 జి రూ 20-15-0 (2 అంగుళ) "హాసన్‌పూర్" 65-1-46 జేలింగ్ హూపుస్ హండ్రెడ్ వెయిట్ 1 కి ¾" రూ 48-4-0 ⅝" రూ 50-12-0 మల్లాయుతీగెలు హండ్రెడ్ వెయిట్ 1 కి రూ 27-8-0 నుండి రూ 46-4-0 ముళ్ల తీగెలు హండ్రెడ్ వెయిట్ 1-కి 12 జి. 85-4-0 మారిస్ గడియలు చీలలు పౌను 1 కి ¼" 5/16" రూ 2-8-6 ⅜" రూ 2, ½" 0-14-0. ఆంగిల్స్ప్లేట్సు: — హండ్రెడ్ వెయిట్ 1 కి రూ 12-12-0 నుండి రూ 13-12-0 బి.యస్. జాయింట్లు హండ్రెడ్ వెయిట్ 1 కి రూ 12-12-0.

న్యూయార్కు దూది

న్యూయార్కు, జనవరి 5:

జనవరి	35.61/ నా॥ మార్చి 35.79/35.79
మే	35.66/35.67
జూలై	34.56/34.59
అక్టోబరు	31.74 నా॥ డిసంబరు 31.25 నా॥
మార్చి	31.09 నా॥ మే 30.77 నా/
మిడ్లింగ్ హోజరు	36.61
మార్చి (గరిష్ఠధర)	35.85
(కనిష్ఠధర)	35.62

మార్చి వాయిదాధరలు

నేటి ప్రారంభం వెల	35.73
,, ముగింపు	35.79

తుదరి
శ్రీవిజయ
దుర్గామెడికల్‌హాల్
బెజవాడ

వెక్-టై
సుర్తుగల
కేసర్ బిలాస్
ఎర్రని అకు జర్దా
మోహినీ జర్దా
మహమ్మద్ ముస్తఫా హుసేనుగారి
వెక్‌టై బ్రాండ్ జర్దా ఫ్యాక్టరీ
141, హారిస్ రోడ్, మద్రాసు.

మీబిడ్డ జబ్బుగానుండి అవస్థపడుచున్నయెడల బి. సి. ప

తాత్యాసాహెబ్ కేల్కారు మృతి

గాంధిమహాత్ముని ప్రశంసాపాత్రుడు

అహమ్మదాబాదు, జనవరి 4. "తాత్యాసాహెబుకేల్కారు" అనే శీర్షికతో హరిజనపత్రికలో గాంధిమహాత్ముడిట్లు వ్రాసెను: తాత్యాసాహెబుగారు మరణించిరి. అయన కొప్ప దేశభక్తుడు. కాని, ఆయన మరణమునుగూర్చి హరిజన పత్రికలో ఎదురుచేత సంస్మరించుచు వారినే ను ప్రశంసించుచు వ్రాయలేదని నా మిత్రులకొందరు నన్ను తెలచు ప్రశ్నించి యుండిరి. ఆయన నా రాజకీయాభిప్రాయములకు భిన్నమైన అభిప్రాయములు కలవాడగుటచేత, నన్నుగూర్చి మహారాష్ట్రులలో చాలామంది అపార్థము చేసికొని యుండిరి. నిజంగా ఆయన భిన్నాభిప్రాయము కలవాడగుట వల్లనే ఆ యన ను గూర్చి నేను మరింత ముఖ్యముగా ప్రస్తావించియుండవలసినది. మరణమునునది చాలా తీవ్రమైన విషయము. అటువంటి దానిని గూర్చి లాంఛనమాత్రముగా ప్రస్తావించుట భావ్యము కాదని నా అభిప్రాయము. అయినప్పటికీ కాలవిలంబనమైనప్పటికి వారిని గూర్చిన ప్రసాదన నా చిరకాల మిత్రుడైన సారిభావుపాఠకు గారి కోరిక ననుసరించి చేయవలసియున్నది.

ముఖ్యులైనవారి మరణములగూర్చియు జననముల గూర్చియు హరిజన పత్రికలో ప్రస్తావించుట పరిపాటియైన యెడల, తాత్యాసాహెబుగారి మరణమును గూర్చి అత్యంత ముఖ్యముగా నేను ప్రస్తావించక తప్పదు. కాని, హరిజన పత్రికను శ్రద్ధగా పఠించే చదువరులు అట్టి ప్రస్తావనలు యీ పత్రికలో పరిపాటిగా జరుగుట లేదని గ్రహించగలరు. ఒక వేళ ఎప్పుడైనను ఎవరిమరణమును గూర్చియైనను నేను ప్రస్తావించి వ్రాసినట్లయినచో, అది నాకు కలిగిన పద్యస్సంకల్పమువల్లగాని నాకు తీసుబడి యుండుట వల్లగాని వ్రాయబడియుండును. అదిగాక, కొంత కాలమునుండియు నేను వార్తాపత్రికలను నిత్యవిధిగా చదువుచుండుట లేదు.

తాత్యాసాహెబుగారు నా రాజకీయాభిప్రాయ సిద్ధాంతములకు భిన్నులైనప్పటికీ వారి అభిప్రాయవిమర్శలు నాకు చాలా లాభకరములయినవి. వారిని నా మిత్రులుగా భావించుచుంటిని. ఆయన లోక వ్యవహారములకు గాని ముఖ్యవిషయములని నేను గ్రహించి వారిని సదా గౌరవించుచుంటిని. 1919 సం॥లో అఖిలభారత కాంగ్రెసు కమిటీసమావేశము జరిగినప్పుడు కాంగ్రెసు సంస్థ కొక నూతన నియమప్రణాళికను తయారుచేయవలెని నేనువాదించి యుంటిని. అనంతరము ఆ సభయందు నేను మాట్లాడుచుండ లోకమాన్యులు నాకు తాత్యాసాహెబుగారిని లభింపజేసినట్లయితే, దేశబంధు దాసుగారు శ్రీ నితిని నేనుగారిని లభింపజేసిరనియు, కాంగ్రెసు సభ వారికొక నూతనప్రణాళికను తయారు చేసియిచ్చుటకు నేను పూనుకొనెదననియు చెప్పియుంటిని. నా చిత్తుప్రణాళికను సకాలములోనే సమర్పించితిని. పైజెప్పిన వారిద్దరును నా ప్రణాళికను ఏమిన్ని మార్పుచేయలేదు. ఈ చిత్తుప్రణాళికను పరిశీలించుటకు నియమింపబడిన కమిటీ సమావేశములో తాత్యాసాహెబుగారు నాకు చాలా సహాయభూతములైన సూచనలను చేసి ప్రణాళికను విమర్శించిరి. నేను చేసిన సూచనలనుగురించియే వారు తప్పకుండా అనేక పర్యాయములు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులుగా నియమింపబడుట తటస్థించెను. వారి విమర్శ ఒక్కొక్కప్పుడు కఠినముగా నుండినప్పటికి, కర్తవ్యనిర్ణయము పాల్పడు నా పం. దేవు. ఆ యన నా సభ్యుడుగా వ్యవహరించి • చేవాడు. కాని యు వారి నా తప్పకుండా స్నేహభావంతో ప్రవర్తించువాడు. ఆయన మహారాష్ట్ర భాషలో గొప్ప సాహిత్యవేత్తయని చాలాకాలము క్రిందటనే విదితమైయుండెను. కాని, తాత్యాసాహెబు, శ్రీ॥ శ్రీ॥ హరివారాయణ ఆప్టేగార్లవంటివారు మరాఠీ భాషలో రచించిన గ్రంథములలోని విజ్ఞాన సౌందర్యమును ఆస్వాదించుటకు తగినంతగ నేను మరాఠీభాషను నేర్చుకొనజాలక పోయినందుకు చింతించుచున్నాను. శ్రీ పరసోపంత్ చింతామణి కేల్కారువంటి మహాపురుషుడు భారత గగనసీమనుండి తొలగిపోయిన తేజోవంతమైన నక్షత్రము. అట్టి మహాపురుషుని నిర్యాణమును నేను గమనించి, గుర్తించకపోవుటకు వీలులేదు.

హైదరాబాదు ఏజెంటు

హైదరాబాదులో నిరసనం జనవరులకి సహాయంగా పెట్టిన కన్నడం తెలిసిన ఐ. సి. ఎస్. ఉద్యోగిని నూచించమని కేంద్రప్రభుత్వంవారు మదరాసు ప్రభుత్వం వారిని కోరినదనియు, అట్టివారు ప్రస్తుతం ఎవరు తమ కొలువులో లేనందున, మద్రాసు ప్రభుత్వంవారు ఎవరిని పంపవలయునో ఆలోచిస్తున్నామనియు తెలియుచున్నది.

అస్సాములోని ఖాసి సంస్థానములు

సర్దారు పటేలుగారికి స్వాగత పత్రము

షిల్లాంగు, జనవరి 3: అస్సాము రాష్ట్రములోని ఖాసీసంస్థానముల సమితి తరపున, ఖాసీ నేషనిషియా ఫెడరేటెడ్ స్టేటు పేషనలు కాన్ఫరెన్సువారు నేర్పరిగా చేదు షిల్లాంగులోని అస్సాం ప్రభుత్వ గవర్నమెంటు భవనములో ఇండియా ప్రభుత్వ ఉపప్రధానియగు సర్దారు వల్లభాయిపటేలుగారికి స్వాగత సన్మానపత్రములను సమర్పించెను.

ఖాసీ సంస్థానాలు ఇండియా యూనియనులో చేరుటకు అంగీకరించి తమ అంగీకార పత్రమును పంపుకొనెను. దానిని పటేలుగారు స్వీకరించి ఇండియా ప్రభుత్వములో చేరుటకు అనుమతించి వారి దరఖాస్తులను ఖాయపరచెను. ఈ ఖాసీ సంస్థానములకు ఇండియా ప్రభుత్వపు ఏజంటుగా సర్ అక్బరు హైదరీగారు ఉన్నప్పుడు యీ సంతికములన్నియు చేయబడి ఆ సంస్థానములు చేరెను. వీరి స్వాగత పత్రమునకు పటేలుగారు ప్రత్యుత్తర మొసంగుచు ఇట్లుచెప్పిరి.

ఖాసీ సంస్థానములలోని పూర్వాచార సంప్రదాయములలో ఉత్తమ పద్ధతులన్నియు చెడకుండా కాపాడుటకు మేము తోడ్పడగలము. నూతన నవనాగరిక యుగములోని ఉత్తమాంశములను కూడా యీ సంస్థానములు స్వీకరించి అనుసరించవలెను. ఆధునిక కాలములో ప్రజాస్వాతంత్ర్య పద్ధతులను అనుసరించి మనము పురోభివృద్ధి చెందవలెను.

మీవందరును అయిక్యతతో ఉంటే మమ్ములను కేంద్రప్రభుత్వంగాని రాష్ట్రప్రభుత్వంగాని ఇబ్బందిపెట్టజాలదు. మీకు సర్ అక్బరు హైదరీగారు మంచిసలహా నిచ్చి తోడ్పడగలరు.

ఖాసీజెయింటియా ఫెడరేటెడ్ స్టేటు పేషనలు కాన్ఫరెన్సు వారొసంగిన సన్మానపత్రములో తమ 25 సంస్థానములున్నూ సంస్థానేతర ప్రాంతాలున్నూ ఏకంగా ఒక్క ప్రభుత్వముక్రింద సంఘటితపరచబడవలెనని కోరిరి. అందుకు పటేలుగారు ప్రత్యుత్తర మొసంగుచు యీ సంస్థానముల సంఘటితప్రాంతమున కంతకును ఒక విధమైన స్వయంపరిపాలనా స్వాతంత్ర్య మొసగబడుననియు, యీ సంస్థానములలోని ఖాసీలు అందరు హిందూస్థానీ నేర్చుకొనవలెననియు చెప్పిరి.

పాలస్తీనాలో యూదు అరబ్ అంతర్యుద్ధతీవ్రత

డెమాస్కసు, జనవరి 5: ఈ నెల 3 వ తేదీన ఇంగ్లీషువారుఖాయిన ఇరుసలెంలో సెమిరమిడ్ అనే పెద్ద హోటల్, ప్రేల్చివేయబడింది. భవన శిథిలాల్లో కనీసం 20 మందైనా పాడుకొనిపోయి ఉంటారని అనుకొంటున్నారు. ఇప్పటివరకూ ఆరు శవాలు మాత్రమే బయటపడ్డాయి.

ఇంకా ఎవరైనా శిథిలాలక్రింద ప్రాణాలతో ఉన్నారేమో బయటకు తీసేందుకు గాయల్ ఇంజనీర్లు శిథిలాలను త్రవ్వి తీస్తున్నారు. ఇందు అరబ్ యువజనసంస్థలకు యీ హోటల్ ప్రధాన కార్యాలయంగా ఉన్నదట. ఈ ప్రాంతంలో యిటీవల అరబ్బులు యూదులను చంపినందుకు పగతీర్చుకొనే నిమిత్తం, యూదులు చేసిన పనే యిది అని తెలుస్తున్నది. బాంబు ప్రేలుళ్ల ఫలితంగా చుట్టుప్రక్కల కొన్ని యిండ్లుకూడా నష్టపడినట్లు పోలీసు సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది.

బరజీ సమీపాన నిలువ ప్రేలుడు పదార్థాలనింపి, జాఫానగరంలో జనసమ్మర్దవీధిగా ఉండేచోటుకు, ఆ జీపును యూదులు తోలారు. జనసమ్మర్దంలో జీపు త్రోసుకొనిపోయి ప్రేలింది. ఈ ప్రేలుడు ఫలితంగా చాలామంది మరణించినట్లు తెలుస్తున్నది. అధికార ప్రకటనను బట్టి 59 మంది చనిపోయిరట, 98 మంది గాయపడ్డారట, అనధికారవార్తలనుబట్టి 70 మంది మరణించినట్లు తెలుస్తున్నది. గాయపడ్డవారిలో బ్రిటిషు సైనికులు పోలీసు సిబ్బంది కలరట.

దౌర్జన్యకారుల కత్తులకు బలి అయ్యారు ఇరువురు ప్రముఖ పౌరులు. కాని దౌర్జన్యకారులు తమ కత్తులతో చిక్కకుండా పారిపోయారు.

ఇండియాకు పాకిస్థాను వెండి బంగారాలు ఎగుమతి నిషేధం

కరాచి, జనవరి 3: పాకిస్థాను గూఢచారులు సంతరించుకొనియున్న బంగారాలు ఎగుమతిని పూర్తిగా నిషేధించవలెనని పాకిస్థాను ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు వదంతిగా ఉన్నది.

స్థానికంగా మార్కెటులో, యీ వదంతి ఫలితంగా పెద్ద [illegible] దేర్పడింది. వెండిబంగారు వ్యాపారాన్ని స్థగితంగా నిర్వహించే ముస్లిం వర్తకులు చాలా అదుర్దాపడుతున్నారు.

షేక్ అబ్దుల్లాకు హిమాలయ పర్వత ప్రాంతప్రజల తోడ్పాటు

సిమ్లా, జనవరి 4: కాశ్మీర్ ప్రభుత్వాధిపతి షేక్ అబ్దుల్లా శత్రుమూకలపై సాగించే పోరాటంలో, హిమాలయపర్వత ప్రాంతీయ ప్రజలంతా హృదయపూర్వకంగా తోడ్పడతారు అని హిమాలయపర్వత సంస్థాన ప్రజామండలి యాజమాన్యాన యీ రోజక్కడ జరిగిన బహిరంగసభలో హామీయిస్తూ తీర్మానింపబడినది.

సాయుధదుండగుల దాడినుండి కాశ్మీరును సంరక్షించడానికి, భారతప్రభుత్వం దేశంలో కనీసదార్థ్యం గలవారందరికీ సైనికశిక్షణ యివ్వాలని, యీసభలో సూచించడమైంది.

సిమ్లా పర్వత ప్రాంతాలలో ఉన్న సంస్థానాలన్నింటినీ భారత యూనియన్‌లో కలిపివేయాలని, యీ సంస్థానాలు ప్రస్తుతం స్వతంత్ర భారతావని ప్రగతిశీలురు సాధించినరీతిగా, పరిపాలనను సౌష్ఠవంగా నిర్వహించలేకుండా ఉన్నాయని యీ సభలో హెచ్చరించబడింది.

ఆలోర్రా, ఛాంబా, కాల్కాటిబెట్ మున్నగునున్న ప్రాంతాల నన్నింటినికలిపి, భౌమసంస్కృతి ప్రయుక్తంగా హిమాలయరాష్ట్రాన్ని నిర్మించాలని యీ సభలో కోరడమైంది. సిర్ మూర్, మండి, నూరాత్, బిలాసపూర్ సంస్థానాలలో వెంటనే బాధ్యతాయుత ప్రభుత్వాలు స్థాపించడానికి కోరుచూ ఒక తీర్మానం ఆమోదింపబడింది.

ఇండియా, సింహళ ప్రధానుల సంభాషణలు

శ్రీ వి. వి. గిరిగారి హర్షం

(స్వకీయవిలేఖరి)

బరంపురం, జనవరి 5: "ఇండియా, సింహళ ప్రధానుల సంభాషణలు తృప్తికరముగా జరిగినవి. ఇద్దరు ప్రధానులు స్థూలముగా ఒక నిర్ణయమునకు వచ్చిరి." అని సింహళములో ఇండియా హైకమిషనరు శ్రీ వి. వి. గిరిగారు చెప్పిరి. వారు యింకా యిట్లనిరి. "ఇరుపక్షములవారు సద్భావముతో నున్నారు. ఇక ప్రత్యేక విషయములమీద నిర్ణయమునకు వచ్చుట కష్టము కాదు. ఈ సంభాషణలు జయప్రదంగా జరుగుటకు కారణం నెహరూ లాల్ నెహ్రూగారిని సింహళప్రజలు అమితముగా గౌరవించుటవలనే. ఇప్పటివరకు దుర్ఘటముగానున్న సమస్యలను పరిష్కరించుకొనవలెనన్న దృఢనిశ్చయముతోనే సింహళప్రధాని సేనానాయకేగారు ఢిల్లీకి వచ్చెను. ఇండియా జాతీయ కాంగ్రెసువారి సూచనలు ప్రధానుల సంభాషణలలో ఎంతో తోడుపడినవి. రెండుదేశములకు ముఖ్యమైన, రవాణా, వ్యాపారము, మొదలగు విషయములు కూడ విజయవంతంగా త్వరలో పరిష్కరింపబడగలవు. సింహళము ఐక్యరాజ్యసమితిలో సభ్యత్వము వాంఛించుచున్నది. అప్పుడు ఐక్యరాజ్యసమితిలో ఇండియా సింహళములు ఒకరికొకరు చేదోడువాదోడుగా నుండి ప్రపంచశాంతికి కృషిచేయగలవని నమ్ముచున్నాను."

కొవ్వూరు తాలూకా గ్రామోద్యోగుల సంఘ సమావేశము

కొవ్వూరు, డిసెంబరు 30: ఈ తాలూకా గ్రామోద్యోగుల సంఘ సమావేశము శ్రీ శ్రీ పెండ్యాల శ్రీరామచంద్ర వెంకటకృష్ణరావుగారి అధ్యక్షతను మున్న దొడ్డాగారులో జరిగెను. సంఘ కార్యక్రమమునుగురించి గ్రామోద్యోగ పత్రిక సంపాదకులు శ్రీ సేనాపతి రాజు గారు ఉపన్యసించిరి. ప్రతి గ్రామోద్యోగి సంఘములోచేరి సంఘము బలపరచవలసినదని అధ్యక్షులు తమ ఉపన్యాసములో చెప్పిరి. కొత్త సంవత్సరమునకు అధ్యక్షులుగా పెండ్యాల శ్రీరామచంద్ర వెంకటకృష్ణరావుగారు, కార్యదర్శిగా ఊడూరి బాలకృష్ణరావుగారు ఎన్నికైరి.

తాడేపల్లిగూడెం తాలూకా గ్రామోద్యోగుల సమావేశము

తాడేపల్లిగూడెం, డిసెంబరు 29: ఈ తాలూకా గ్రామోద్యోగుల సంఘ సమావేశము శ్రీ భోగరాజు రామమోహనరావుగారి అధ్యక్షతను మున్న యిక్కడ జరిగెను. అధ్యక్షులు తమ ఉపన్యాసములో తల్లా రక్షణసంఘముల కార్యక్రమము [illegible] వివరించిరి. గ్రామోద్యోగ సంస్థితిగతులనుగురించి పల్లా ప్రగడ లక్ష్మీపతి, రామారావుగార్లు ఉపన్యసించిరి. కొత్తసంవత్సరమునకు అధ్యక్షులుగా పరిపల్లి సుబ్బరాజు, కార్యదర్శిగా తల్లాప్రగడ లక్ష్మీపతిగార్లు ఎన్నికైరి. పంచాయతీగ బెల్లు ముపాయిశాలు రాష్ట్రసంఘమువారు నెప్పించి ఆధీన సంఘములకు పరిశీలనా చేయుచున్నవని తీర్మానించిరి.

ధాన్యజప్తు ఏర్పాట్లు

ప్రభుత్వ ప్రకటన

మదరాసు ప్రభుత్వంవారు యిట్లు ప్రకటించుచున్నారు:—లోటు జిల్లాలలో తీవ్రతర ధాన్యసేకరణ విధానం తొలగించినందున ప్రభుత్వంవారు యీ దిగువ ఉత్తరువులు జారీచేసిరి:—ప్రజలకు ఆహార ధాన్యాలు సప్లయిచేయుట అత్యావశ్యకమని తోచినపుడు, డిప్యూటీతాసీల్దారు కాని పైహోదాగల రెవిన్యూ ఉద్యోగులుగాని ధాన్యం సరకున్నవారిని పిలవనివారికి ఏకోధర నిర్ణయించి విక్రయించమని ఉత్తరువు చేయవచ్చును. అట్లా విక్రయించని పక్షమందు, ఆసరకు జప్తుచేసి కొనవలసిన వారికది అందజేసి, ధర సరకు స్వంతదారునికి యిప్పించవలను.

రెవిన్యూ ఇనస్పెక్టరుగాని, ఫిర్కా సప్లయి ఆఫీసరుగాని పోలీసు సబు ఇనస్పెక్టరుగాని, అంతకు పైహోదాగల ఉద్యోగులుగాని సరకు దాచియుంచబడిన తావులందు జప్తులు చేయవచ్చును.

ఉపాధ్యాయుల జీతాలు

స్థానికసంస్థల సెకండరీ పాఠశాలలందు ఉపాధ్యాయుల జీతాలుమార్పుచు 1-6-47 తేదీన ఉత్తరువు చేయబడెను. జనవరి 1 వ తేదీనుండి క్రొత్తజీతాలు అమలుజరుగును. స్థానిక సంస్థలలో యితర ఉద్యోగులకు "వెయిటేజ్" సర్వీసునుబట్టి ఎక్కువ సౌకర్యములు యిమ్మని ఉపాధ్యాయులు కోరియుండిరి. గనుక, అట్టి సౌకర్యములు స్థానికసంస్థలలో యితర ఉద్యోగులకు యిచ్చియుంటే, అందుకను అదనంభిగ్చు ప్రభుత్వంవారిని గ్రాంటుగ అడుగకుండా 1-7-47 తేదీనుండి యిమ్మని ప్రభుత్వం వారు స్థానికసంస్థల కార్యనిర్వాహకులకు ఉత్తరువు చేసిరి.

టీచర్ల గత సర్వీసునుబట్టి వేతనవృద్ధి

విద్యాశాఖామంత్రి వాగ్దానము

మద్రాసు, జనవరి 3: గన్నవరం బోర్డు హైస్కూలు హెడ్మాస్టరున్నూ, ఆంధ్ర విశ్వవిద్యాలయ సెనెటు సభ్యులున్నూ, అయిన శ్రీ యం. నరసింహారావు యం. ఏ యల్. టి. గారు కృష్ణాజిల్లా టీచర్ల గిల్డు తరఫున మద్రాసు ప్రభుత్వ విద్యాశాఖామంత్రిగారిని, స్థానిక స్వపరిపాలన శాఖామంత్రిగారిని సందర్శించి మాట్లాడి రిరివైజ్డ్ స్కేలును ప్రకారముగా అడ్వాన్సు వేతనాభివృద్ధులను, అనగా గత సర్వీసు ప్రమాణమునుబట్టి వేతనాభివృద్ధులను, చేయవలెననియు ప్రభుత్వేతర విద్యాశాలలలోని టీచర్ల విషయమై గవర్నమెంటువారు ఉత్తరువులను జారీచేయవలెనని కోరిరి.

1-1-1947 తేదీనుండియు అట్టి అడ్వాన్సు వేతనాభివృద్ధుల నిచ్చుటకు గవర్నమెంటువారు సుముఖులుగా నున్నారని విదితమగుచున్నది. అట్టి వేతనాభివృద్ధులను చేసేయెడల ఆయ్యే ఖర్చుకు గాను, జిల్లా బోర్డులను, మ్యునిసిపాలిటీలను గవర్నమెంటువారి వద్దనుండి అదనముగా గ్రాంటును కోరనియెడలను, అట్టి స్థానికసంస్థల తాలూకు విద్యాశాలలలోని ఇతర సిబ్బందికి వారు అట్టి అడ్వాన్సు వేతనాభివృద్ధులను ఇదివరకే చేసియుండిన యెడలను, ఆ విద్యాశాలలోని టీచర్లకు కూడా అట్టి అడ్వాన్సు వేతనాభివృద్ధులను చేయుటకు గవర్నమెంటువారు సమ్మతించుచున్నారని తెలియుచున్నది.

ఇతర ఎయిడెడు స్కూళ్ల విషయములో గవర్నమెంటువారెట్టి జోక్యమును కల్పించుకొన దలంచుటలేదు.

ఆంధ్ర విశ్వవిద్యాలయ వైద్యపరీక్ష ఫలితములు

వాల్తేరు, జనవరి 3: 1947 డిసెంబరు నెలలో జరిగిన వైద్యపరీక్షలలో క్రిందనున్న నంబర్ల వారుకూడా ఉత్తీర్ణులయిరి.

ప్రీ రిజిస్ట్రేషన్ పరీక్ష

మొదటి తరగతి: 9 55 63 64 72 81 83 84 85 86 101 103 107.

రెండవ తరగతి: 8 42 61 62 67 75 76 95 96 105.

అర్గానిక్ కెమిస్ట్రీ

60 93 100.

ఫిజిక్స్, బయాలజీలలో 71 వ నంబరు విద్యార్థి మాత్రము.

సెకండ్ ఎం. బి. బి. ఎస్. పరీక్ష ప్రథమ భాగమున 178, 204 నంబర్ల వారు ఉత్తీర్ణులయిరి.

బాలభటుల సమావేశము

పశ్చిమగోదావరిజిల్లా హిందూస్థాను బాలభటులు బాలికాభటుల సమావేశము అడయారునకు 24 మైళ్లు దక్షిణంగానున్న పెరుంబుడియందు యీ నెల 8వ తేదీ నుండి 11 వ తేదీవరకు జరుగును. సుమారు 750 మంది పిల్లలు జమగూడెదరు. గవర్నరు దంపతులు 10 వ తేదీరాత్రి అక్కడ మకాంచేసి, మరునాడు మధ్యాహ్నం వరకు నుందురు.

సభలు - సమావేశాలు

బాపట్ల తాలూకా ప్రాథమికోపాధ్యాయ మహాసభ యీ నెల 11 వ తేదీన బాపట్లలో జరుగును.

ఆంధ్ర యువజన ఫెడరేషన్ కౌన్సిలు సమావేశము యీ నెల 9, 10, 11 తేదీలలో బుజబాలలో జరుగును.

గుంటూరు జిల్లా రజక సంఘ కార్యవర్గ సమావేశము యీనెల 25 న ఆలూరులో జరుగును.

నల్లమేకలపల్లె విద్యార్థి సంరక్షకుల సంఘ సమావేశం

నల్లమేకలపల్లె, జనవరి 2: ఈ గ్రామ విద్యార్థి సంరక్షకుల సంఘ సమావేశము శ్రీ సిద్ధవటం శివరామరెడ్డిగారి అధ్యక్షతనుమున్న జరిగెను. సంరక్షకులకు, ఉపాధ్యాయులకు గల సంబంధములను గురించి శ్రీ ఎం. కొండారెడ్డిగారు ఉపన్యసించిరి. గ్రామ ఆరోగ్యమునకు తీసుకొనవలసిన జాగ్రత్తలనుగురించి ఉపన్యసించిరి: కొత్త సంవత్సరమునకు అధ్యక్షుడుగా ఎస్. శివరామిరెడ్డి, కార్యదర్శిగా నల్లమేకల పెదరామన్నగార్లు ఎన్నికైరి.

పంటనష్టం

పాతపట్నం (తాలూకాలో (విశాఖపట్నం) అకాల వర్షములవలన పంటలకు విపరీతనష్టం కల్గిందని తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు టంకాల సత్యనారాయణగారు వ్రాయుచున్నారు.

దేవాంగ కాంగ్రెస్ స్థాపన

కాళహస్తి, జనవరి 1: ఈ పట్టణములోని దేవాంగులు శ్రీ పి. సుబ్బరామదాసుగారి అధ్యక్షతను నిన్న సమావేశమై దేవాంగ కాంగ్రెస్‌ను స్థాపించిరి. సంఘ ఆశయములనుగురించి డా॥ చేబ్రోలు వెంకట సుబ్బరావుగారు ఉపన్యసించిరి. తరువాత కొన్ని ముఖ్య తీర్మానములు చేసిరి.

మానవుడు మూర్ఖుడై వుండాలి!

అతడు పైత్యంతో బాధపడ్డాడు. చావడానికి సిద్ధంగావున్నాడు. భగవత్కృప వల్ల తేరుకున్నాడు. బలారోగ్యాలు లేని అసిపంజరంలా అయినాడు. స్నేహితుడు అన్నాడు. "ఒక సీసా వింకోలా తీసుకోవాలెనని యెప్పుడైన నీకు తట్టిందా?"

ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్,
మద్రాసు.

అనుమతిపొందిన మూలధనము	రు.	1,00,00,000
చందా వేయబడిన మూలధనము	రు.	72,00,000
పిలువబడి, చెల్లించబడిన మూలధనము	రు.	53,00,000
రిజర్వు ఫండు	రు.	62,00,000

ఈ బ్యాంకుయొక్క హెడ్ ఆఫీసులోను, బ్రాంచీలలోను, రు. 100, అంతకు పైబడిన మొత్తములు ఫిక్సెడ్ డిపాజిట్లుగా, యీ క్రింది వడ్డీరేట్లపై తీసికొనబడును.

1 సంవత్సరము :- సాలుకు 1 కి 2¼%
2 సంవత్సరములు :- సాలుకు 1 కి 2½%

(బోర్డువారి అనుమతిని)
ఎస్. గోపాల అయ్యర్, కార్యదర్శి.


నశ్యములో నాణ్యమైనది పట్టండి నశ్యమే!
అందులో శ్రేష్ఠమైనది
అప్పాదురై నశ్యము!
45 సంవత్సరములుగ ప్రఖ్యాతి పొందిన నశ్యము.
ఏ. అప్పాదురై మొదలియార్ & సన్స్
నశ్యం వ్యాపారస్తులు, పోస్టుబాక్సు, నెం. 189.
55, ఆచారప్పన్ వీధి, — మద్రాసు 1.



మాన్యుఫాక్చరర్లు
అన్నిరకముల
ఇత్తడి బీరువా
తాళములు
కప్పుతాళములు
గృహోపకరణసామాగ్రి
సాధారణ ఆర్డర్లు సప్లయి చేయువారు :


హౌరా లాక్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ, లిమిటెడ్.,
22, రాజా వుడ్మంట్ స్ట్రీటు, కలకత్తా.

50 కాని ప్యాకెట్లు అ 9
గ్రాము రు. 72
నెలకు రు 60/- నుండి
రు 100/- వరకు జీతం
మీద కాన్వాసర్లు కావలెను
విక్టర్ కార్యాలయము,
11-బీ, మద్రాసు 1

భీమరస సాల్వా
ఆదర్శప్రాయమైన నరక్షకుడిని, వాయువుపోట్లు, వాతరోగములకు అమోఘముగ పనిచేయును.
ఏజంట్లు, స్టాకిస్టులు కావలయును
CHANDI CHARAN GHOSE BROS.,
24, SurendraNath Banerjee Rd Calcutta

వైజయంతీ పిలిమ్సువారి
వింధ్యరాణి

వింగళి నాగేంద్రరావుగారి
సుప్రసిద్ధ నాటకం చిత్రరూపాన
జనవరి 14 సంక్రాంతినాడు
అన్ని ముఖ్య కేంద్రాలలోను
విడుదల
డి.వి.సుబ్బారావు పుష్పవల్లి నటించినది
జెమినిస్టూడియోస్‌లో తయారయినది
జెరెక్షన సి.పుల్లయ్య
జెమిని లిలీజ్
ఆంధ్ర, రాయలసీమ, హైదరాబాదు సంస్థానములకు స్కోప్ డిస్ట్రిబ్యూటరులు:
చమరియా టాకీ డిస్ట్రిబ్యూటర్సు, బెజవాడ.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street, G. T. Madras.